జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | మంగళవారం 11 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528




# జగన్ అందుకే అసెంబ్లీకి రావడం లేదు

వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనమైంది

“కొంతమంది దుర్మార్గులు, రాజకీయాలకు అర్థం తెలియనివారు గత ప్రభుత్వంలో ప్రభువులయ్యారు.

గత పాలకుడికి అధికారం తెలుసు తప్ప.. పరిపాలన తెలియదు

ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు

**అనపర్తి రూరల్:**

గత వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. అప్పట్లో రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిందని దుయ్యబట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెదపర్తిలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో 41 రోజుల పాటు నిర్వహిస్తున్న మహాకోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన, రుద్రయాగ, చండీయాగ, నవగ్రహ యాగాల్లో అయ్యన్న సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యన్న మీడియాతో మాట్లాడుతూ.. “కొంతమంది దుర్మార్గులు, రాజకీయాలకు అర్థం తెలియనివారు - మిగతా3లో

# క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌గా ఏపీ

- బిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యం
- ఏపీ క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.
- రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్
- క్వాంటం కంప్యూటింగ్‌కు ఏపీ కేంద్రంగా మారబోతోంది
- ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
- 1 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే క్వాంటం కంప్యూటింగ్ మిషన్ అమలు లక్ష్యం
- 5 వేల మందికి పైగా నైపుణ్యం కలిగిన నిపుణులు రాష్ట్రానికి రాక
- రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్లు ఏర్పాటుకు ఆమోదం



**అమరావతి**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ ఇవాళ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ మంత్రివర్గ సమావేశంలో.. అజెండాలోని 70 అంశాలపై చర్చించారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు, సాంకేతిక నిపుణులు, క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు ఏపీ కేంద్రంగా మారబోతోందని మంత్రి చెప్పారు. ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ లక్ష్యమని, భారీగా స్టార్టప్‌లు రాష్ట్రానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. దాదాపు లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చే ప్రతిపాదనలను ఏపీ క్యాబినెట్ ఆమోదం క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ నేషనల్ క్వాంటం మిషన్‌తో మేధావులను అనుసంధానించుకుంటూ సాగే విధానం క్వాంటం కంప్యూటింగ్ - మిగతా3లో

# అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్



- సీఎం చంద్రబాబు కీలక సమీక్ష
- విశాఖ కేంద్రంగా భారీ ఎకనామిక్ రీజియన్
- రాష్ట్రాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడి
- శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఈ ప్రాంతం విస్తరణ
- ఆర్థిక మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై అధికారులతో చర్చ
- సమావేశానికి హాజరైన సీఎస్, పలువురు ఉన్నతాధికారులు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. సోమవారం సచివాలయంలో ఆయన ఈ అంశంపై ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసుకుని రాష్ట్రానికి ఒక ప్రధాన గ్రోత్ హబ్ ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సమీక్షలో భాగంగా శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న జిల్లాలను కలుపుకొని 'సమగ్ర విశాఖ ఎకనామిక్ రీజియన్'ను - మిగతా3లో



## భారత్ చుట్టూ ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్ర

- సరిహద్దులకు కొన్నికిలోమీటర్ల దూరంలో ఉగ్రస్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు
- ఆపరేషన్ సిందూర్ తర్వాత వేగవంతమైన కార్యకలాపాలు
- సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచిన నిఘా వర్గాలు

# 19న పుట్టపర్తికి ప్రధాని మోదీ రాక

సత్యసాయి మహాసమాధి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించండి

సత్యసాయిబాబా శత జయంతి వేడుకలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి**

శ్రీసత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 19న పుట్టపర్తికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, 22వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రానున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రపతి సహా వివిధ ప్రముఖులు హాజరుకానున్న దృష్ట్యా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సత్యసాయిబాబా జయంతి వేడుకల నిర్వహణపై సచివాలయంలో మంత్రులు, సీఎస్ విజయానంద్, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పుట్టపర్తికి ప్రముఖులు రానున్న నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, పట్టణాన్ని సుందరంగా అలంకరించాలని సీఎం సూచించారు. ఏర్పాట్ల పర్యవేక్షించేందుకు మంత్రుల కమిటీ పుట్టపర్తిలో పర్యటించాలని ఆదేశించారు. శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. సత్యసాయిబాబా మహాసమాధి దర్శన నిమిత్తం పుట్టపర్తి నిలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు - మిగతా3లో



## కర్ణాటకలో సీఎం మార్పు?

- సిద్ధరామయ్యకు అపాయింట్‌మెంట్ ఇవ్వని కాంగ్రెస్ అధిష్ఠానం!
- కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై జోరుగా ప్రచారం
- కాంగ్రెస్ పెద్దలతో సమావేశమయ్యేందుకు సమయం కోరిన సిద్ధరామయ్య
- ఆ సమావేశం అవసరం లేదన్న కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం

# గోడౌన్లు సిద్ధం చేయాలి



- ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష...
- రైస్ మిల్లర్లతో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష
- ఖరీఫ్ ధాన్యం నిల్వ కోసం గోడౌన్లు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం
- మొత్తం 34 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం నిల్వకు ఏర్పాట్లు
- డ్రైయర్లు ఉన్న మిల్లులకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచన
- గోడౌన్ల వద్ద నిఘా కోసం ఏఐ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశం
- మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంక్ గ్యారంటీలు సమర్పించాలని స్పష్టం

**అమరావతి**

2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిల్వపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ధాన్యం సేకరణ అనంతరం బియ్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబరులో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ ధాన్యం కొనుగోళ్లలో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈ సీజన్‌లో కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - మిగతా3లో

## బీహార్‌లో రెండో దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం

- భద్రత కట్టుదిట్టం
- మొదటి దశలో 121 స్థానాల్లో పోలింగ్
- మిగిలిన 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్
- పోలింగ్ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు
- మొత్తం 4 లక్షల మంది పోలీసులు, పారా మిలిటరీ బలగాలు



# క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌గా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

విడిభాగాలు తయారు చేసే సంస్థలు, నిపుణులకు కేంద్రంగా ఏపీ క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం వల్ల, స్టార్టప్‌లు పెద్దఎత్తున రాష్ట్రానికి వస్తాయని ఆశాభావం
1 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే క్వాంటం కంప్యూటింగ్ మిషన్ అమలు లక్ష్యం
5 వేల మందికి పైగా నైపుణ్యం కలిగిన నిపుణులు రాష్ట్రానికి రాక
రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్లు ఏర్పాటుకు ఆమోదం
ప్రతి మండలంలో 20 నుంచి 30 వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం
వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వ ఆర్థిక సాయం
విశాఖలో పలు ఐటీ సంస్థల ఏర్పాటు ప్రతిపాదనలకు మంత్రి వర్గం ఆమోదం
విశాఖలో రియాల్టీ లిమిటెడ్.. 30 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐటీ పార్క్ ఏర్పాటుకు ఆమోదం
విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదం
విశాఖలో రుషికొండ, కాపులుప్పాడలో పలు పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం
తిరుపతి, ఓర్వకల్‌లో పలు పరిశ్రమల ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదం
ఓర్వకల్లు డ్రోన్ సిటీలో 50 ఎకరాల్లో డెడికేటెడ్ డ్రోన్ ఇండస్ట్రియల్ ఏర్పాటుకు ఆమోదం
బిర్లా గ్రూప్‌కు నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంట్ ఏర్పాటు కోసం భూమి కేటాయింపు
ఓర్వకల్లులో సిగాచి ఇండస్ట్రియల్ లిమిటెడ్ సింథటిక్ ఆర్గానిక్ ప్లాంట్ కోసం 100 ఎకరాల భూమి కేటాయింపు
అనకాపల్లి జిల్లాలో డోస్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు 150 ఎకరాల భూమి కేటాయింపు
కృష్ణా జిల్లా బాపులపాడులో 40 ఎకరాల్లో వేద ఇన్నోవేషన్ పార్క్ ఏర్పాటుకు ఆమోదం
సుగుణ గ్రూప్ ఆధ్వర్యంలో అనంతపురంలో టీఎంటీ బార్స్ తయారు చేసే ప్లాంట్ కోసం 300 ఎకరాల భూమి కేటాయింపు
అసైన్డ్ భూముల (బదిలీ నిషిద్ధ) చట్టం సవరణ బిల్లుకు ఆమోదం
అసైన్డ్ భూములను అవసరాలకోసం 99 ఏళ్లపాటు లీజుకు ఇచ్చేందుకు వీలు కల్పిస్తూ సవరణ
విమానాశ్రయ అభివృద్ధి సంస్థకు హడ్కో ద్వారా లోన్ ఇప్పించేందుకు ప్రభుత్వ హామీ ఇచ్చేందుకు ఆమోదం
కుప్పం, దగదర్తిలో విమానాశ్రయాల ఏర్పాటు కోసం వెయ్యి కోట్లు రుణం తీసుకునేందుకు హామీ ఇవ్వాలని నిర్ణయం
విశాఖలో జరగనున్న పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం
అమరావతిలో ఉండవల్లి వద్ద మరో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం
పంపింగ్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంక్, ఎడీబీ బ్యాంక్ ద్వారా రూ. 595 కోట్లు రుణం తీసుకునేందుకు పరిపాలనాపరమైన ఆమోదం
కృష్ణయ్యపాలెం, వెంకటపాలెం, పెనుమాకలో రోడ్లు, డ్రైనేజీలు, సదుపాయాల కల్పన కోసం రూ.1863 కోట్లతో కాంట్రాక్ట్ ఇచ్చేందుకు ఆమోదం
జీవిత ఖైదు పడిన ముగ్గురు ఖైదీలకు క్షమాబిక్ష ప్రసాదించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం
సంతమాగలూరులో 1000 ఎకరాల స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం
కర్నూలు జిల్లా హొళగుంద, ఆలూరులో 2 మెగావాట్‌ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం
ఎపీపీఎఫ్‌సీఎల్ కు పలు సంస్థల ద్వారా 5 వేల కోట్ల రుణాలు పొందేందుకు క్యాబినెట్ ఆమోదం
ధర్మవరంలో మెగా హ్యాండ్లూమ్ పార్క్ ఏర్పాటుకు భూమిని హ్యాండ్లూమ్ శాఖకు అద్దెకి ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం
అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులు, కౌలు రైతులకు ఆర్థిక సాయం కింద రాష్ట్రం రూ.14 వేలు, కేంద్రం రూ. 6 వేలు ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం
తిరుపతి రూరల్ వావిలాల గ్రామంలో 2 ఎకరాలను టీడీపీ పార్టీ కార్యాలయం నిర్మాణానికి లీజు ఇచ్చేందుకు ఆమోదం
ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 2.0 లో 100 ఎకరాల భూమిని ఎపీ టిడ్కోకి ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం
మచిలీపట్నం సమీపం మాచవరంలో 1.60 ఎకరాల భూమిని తెలుగుదేశం పార్టీ కృష్ణ జిల్లా శాఖకు కేటాయింపునకు ఆమోదం
నియోజకవర్గాల్లో పార్టీ కార్యాలయాలకు ఇచ్చిన భూమిని లీజు 33 నుంచి 66 లేదా 99 ఏళ్లకు పెంచే సవరణకు మంత్రివర్గం ఆమోదం రెవెన్యూ వ్యవస్థలో ఫిర్యాదులు లేకుండా పని చేయాలని సీఎం ఆదేశాలు మొంథా తుఫానులో ప్రజా ప్రతినిధులు కష్టపడి పనిచేశారని సీఎం కితాబు

# 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు

**విజయవాడ :** టీడీపీ ఎమ్మెల్యేల్లో 48 మంది పూర్తిగా దారి తప్పారని చంద్రబాబునాయుడు గుర్తించారు. ఎన్నిసార్లు చెప్పిన వికపోవడంతో నోటీసులు జారీ చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం, ప్రవర్తనలో లోపాలు ఉన్న 48 మంది ఎమ్మెల్యేలకు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమైన సీఎం, పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత వంటి కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రజల సమస్యలను పరిష్కారానికి ఎమ్మెల్యేలు ఎంత మంది అందుబాటులో ఉంటున్నారో తెలుసుకున్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాల పరిమితి తీరిపోయే వరకూ పంపిణీ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే కార్యక్రమాల్లో 48 మంది ఎమ్మెల్యేలు పాల్గొనకపోవడం సీఎం దృష్టికి వచ్చింది. బ్యాక్ ఆఫీసు, ప్రోగ్రాం కమిటీకి ఆదేశాలు జారీ చేస్తూ, ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని సూచించారు. వివరణ సంతృప్తికరంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీలో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడాలని సూచించారు. టీడీపీ కార్యకర్తలకు ఇన్సురెన్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కూడా ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలి. పనిచేసిన వారందర్నీ కలుపుకుని వెళ్లాలన్నారు. ప్రతి శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయాల్లో జరిగే ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొనాలి. పాల్గొనకపోతే పార్టీ కేంద్ర కార్యాలయం వివరణ తీసుకోవాలి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు గతంలో కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పేదలకు ఎన్నోకష్టాల్లో ఉంటే సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకుంటారు. వారికి మంజూరు అయిన డబ్బులు కూడా ఇవ్వడానికి ఎమ్మెల్యేలకు తీరిక లేకపోతే ఇక వారికి ప్రజా సేవ చేయడానికి అర్హత ఏముంటుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. సీఎం ఆర్ఎఫ్ చెక్కులకు మూడు నెలల పరిమితి ఉంటుంది. ఇష్యూ చేసిన తేదీ నుంచి మూడు నెలల పాటు చెక్కులు పంపిణీ చేయకపోవడం వల్ల అవి తిరిగి వస్తున్నాయి . కొత్తగా చెక్కులు





జారీ చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఇది సీఎంను అసహనానికి గురి చేసింది. ఇప్పటి వరకూ చూశామని ఇక పనితీరు మార్చుకోకపోతే పక్కన పెట్టాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.

కొలిక్కొ తిరువూరు వివాదం...

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు, ఎంపీ కేశినేని చిన్ని మధ్య వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. ఓపెన్ గానే విమర్శలు గుప్పించుకున్నారు. ఇరువురు నేతలు మీడియాకు ఎక్కి రచ్చ రచ్చ చేశారు. వీరి మధ్య వివాదం టీడీపీలో పెను దుమారమే రేపింది. దీంతో సీఎం చంద్రబాబు ఫుల్ సీరియస్ అయ్యారు. వీరి వ్యవహారంపై ఆరా తీశారు. అసలేం జరిగిందో తెలుసుకోవాలని , దీనిపై తనకు పూర్తి నివేదిక సమర్పించాలని టీడీపీ క్రమశిక్షణ కమిటీని ఆదేశించారు చంద్రబాబు.ఆయన ఆదేశాలతో రంగంలోకి దిగింది టీడీపీ క్రమశిక్షణ కమిటీ. వర్ల రామయ్య, కొనకొళ్ల నారాయణ, పంచుమర్తి అనురాధ నేతృత్వంలోని ఈ కమిటీ.. నేతల మధ్య వివాదంపై ఆరా తీసింది. ఇరువురి నుంచి వివరణ తీసుకుంది. తిరువూరులో స్థానిక పరిస్థితులపైనా ఆరా తీశారు. ఈ అంశంపై నివేదిక రూపొందించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. ఆ నివేదికలో ఏముంది? అనేది ఉత్కంఠగా మారింది. నివేదిక పరిశీలించిన తర్వాత సీఎం చంద్రబాబు నిర్ణయం ఏ విధంగా ఉండనుంది, ఎవరిపైన చర్యలు ఉంటాయి అనేది పార్టీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.కాగా, తిరువూరు ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంపీ కేశినేని చిన్ని 5 కోట్లు తీసుకున్నారని ఎమ్మెల్యే కొలికపూడి తీవ్ర ఆరోపణలు చేశారు. దీనికి ఘాటుగానే బదులిచ్చారు కేశినేని శివనాథ్. వైసీపీ కోవర్ట్ అంటూ కొలికపూడిపై ఎదురుదాడికి దిగారాయన.

# పర్యాటకం కోసం హోమ్ స్టే...

**తిరుపతి :** పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హోమ్‌స్టే విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు.. పర్యాటకులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వసతి కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా ఔత్సాహికులు హోమ్ స్టేలు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ మేరకు హోమ్ స్టే ఏర్పాటు చేయడానికి సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేసింది.రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా అనేక చర్యలు తీసుకుంటోంది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్య క్షేత్రాలు, పర్యాటక ప్రాంతాల్లో.. సామాన్య పర్యాటకులకూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన వసతి కల్పించేందుకు ప్రభుత్వం హోమ్‌స్టే విధానం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. స్థానికులతో కలిసి సొంతింట్లో ఉన్న అనుభూతిని పర్యాటకులకు కల్పించడమే లక్ష్యంగా ఈ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. దీని ద్వారా గిరిజన, గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విధానం అమలులో భాగంగా ఔత్సాహికులు హోమ్ స్టేలను ఏర్పాటు చేసుకునేలా దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అందుకు సంబంధిచిన మార్గదర్శకాలు జారీ చేసింది.పర్యాటక శాఖ



మార్గదర్శకాల ప్రకారం.. హోమ్ స్టే ఏర్పాటు చేయాలనుకునే ఇంటి యజమానులు.. అక్కడే నివాసం ఉండాలి. వారు.. తమ ఇంట్లో కనీసం ఒకటి.. గరిష్ఠంగా ఆరు గదులను పర్యాటకులకు అద్దెకు ఇవ్వొచ్చు. ఇంట్లో కనీస వసతులు.. సురక్షిత మంచినీరు వంటివి అందుబాటులో ఉండాలి. శుభ్రమైన పరిసరాలు, టాయిలెట్లు ఉండాలి. ఏసీ, టీవీ, ఇంటర్నెట్, ఫర్నిచర్ వంటి వసతులతో పాటు పార్కింగ్ ప్రదేశం కూడా ఉండాలి. హోమ్ స్టేలకు వచ్చిన పర్యాటకుల వివరాలు (గుర్తింపు కార్డులు, పాస్‌పోర్ట్) నమోదు చేసుకోవాలి. అవసమైనప్పుడు అధికారులు తనిఖీలు చేసేందుకు వీలుగా అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించారు. ఈ నేపథ్యంలో హోమ్‌స్టే విధానానికి త్వరితగతిన అనుమతులు లభించే అవకాశం ఉంది. ఆసక్తిగల ఇంటి ఓనర్లు దరఖాస్తు చేసుకునే సమయంలో.. గుర్తింపు, చిరునామా, ఆస్తి యాజమాన్య పత్రాలు, స్థానిక సంస్థల నుంచి నిరభ్యంతర పత్రం తదితర వివరాలు సమర్పించాలి. ఈ మేరకు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. స్థానిక పర్యాటక శాఖ అధికారులను కలిసి వివరాలు తెలుసుకోవచ్చు.దరఖాస్తు తర్వాత ఆంధ్రప్రదేశ్ టూరిజం అధికారులు ఇంటిని తనిఖీ చేస్తారు. అనంతరం అప్రూవల్ సర్టిఫికెట్ ఇస్తారు. ఆ తర్వాత లైసెన్స్ మంజూరు చేస్తారు. లైసెన్స్ వచ్చిన తర్వాత.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం వసతులు కల్పించాలి. కాగా, అరకు, విశాఖపట్నం, కోనసీమ, విజయవాడ, తిరుపతి ప్రాంతాల్లో.. గిరిజన, వారసత్వ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో హోం స్టేలను అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలో ఇప్పటికే దాదాపు 30 పర్యాటక కేంద్రాలను అధికారులు గుర్తించారు. అందులో అమరావతి ఆలయం, బౌద్ధ స్తూపం, కొండవీడు, కోటప్పకొండ, నాగార్జునకొండ, సత్రశాల, దైద, ఎత్తిపోతల తదితర ప్రాంతాలు ఇన్నాయి.=

## ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరడెంట్ కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఉమా మహేశ్వరి.



**కర్నూలు నవంబర్ 10 స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి న్యూస్)** ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్ గా ఆది నాగేష్ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా యూనాని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమామహేశ్వరి వారికి శుభాకాంక్షలు తెలిపారు సూపరడెంట్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఆపత్రిని అభివృద్ధి పథంలో తీసుకెళ్లి మెరుగియన వైద్యం అందేలా కృషి చేస్తానని తెలిపారు కార్యక్రమంలో యూనాని మెడికల్ ఆఫీసర్ మరియు మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు

## రేషన్ బియ్యం అక్రమ రవాణాదారులను ఇద్దరిని అరెస్ట్ చేసిన వన్ టౌన్ పోలీసులు.




**నవంబర్ 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** రెండు రోజుల క్రితం రేషన్ బియ్యం తరలిస్తున్న బోలెరో వాహనాన్ని పట్టుకున్న వన్ టౌన్ పోలీసులు.పోలీసుల ను ఢీకొట్టే ప్రయత్నం చేసి వాహనంలో పరారైన రేషన్ బియ్యం స్మగ్లర్లు. నేడు బొలెరో వాహనం, పది బస్తాలు రేషన్ బియ్యం సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు. అక్రమ రేషన్ మాఫియా పై ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం మీడియా, ప్రజలు ఇవ్వలన్నా సీఐ తిమ్మారెడ్డి.

## పుట్టపర్తికి ప్రధాని మోదీ 19న రాక

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలని సీఎం ఆదేశించారు. వచ్చే వాహనాలకు పార్కింగ్‌తో పాటు పట్టణంలో రాకపోకల ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. బాబా మహాసమాధి దర్శనానికి ఎంత మంది భక్తులు రావచ్చనేదానిపై అంచనా వేసి అందుకు తగ్గట్లుగానే ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల కోసం అవసరమైన మేరకు ఆర్టీసీ బస్సులను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ముందుస్తు జాగ్రత్తగా మెడికల్ క్యాంపులు సైతం ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. పుట్టపర్తిలోని వేర్వేరు ప్రాంతాల్లో 10 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలియజేశారు. పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**10 రోజులు 682 రైళ్లు**

పుట్టపర్తికి వచ్చే భక్తులకు చిన్నపాటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు సీఎంకు వివరించారు. పారిశుద్ధ్యం నిర్వహణకు 250 మంది సిబ్బంది, వచ్చే భక్తులకు తాగునీరు, ఆహారం, మరుగుదొడ్లు వంటి సదుపాయాలను కల్పిస్తున్నట్లు అధికారులు సీఎంకు తెలిపారు. జయంతి వేడుకల నేపథ్యంలో 65 ప్రత్యేక రైళ్లతో పాటు ఈనెల 13వ తేదీ నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు 682 రైళ్లు పుట్టపర్తికి రైల్వే శాఖ నడుతోందని వివరించారు. పుట్టపర్తి బస్ స్టేషన్ నుంచి రైల్వే స్టేషన్‌కు రోజుకు 20 బస్సులు భక్తుల రవాణా కోసం ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వివరించారు. సమీక్షలో మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, సీఎస్ విజయానంద్, అధికారులు పాల్గొన్నారు.

## అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్...

-మొదటిపేజీ తరువాయి

ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఈ ప్రాంతంలోని సహజ వనరులు, మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధన కోసం ఒక పటిష్టమైన 'ఎకనామిక్ మాస్టర్ ప్లాన్' రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రణాళికలో ఆయా జిల్లాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిరాభివృద్ధి సాధించడం వంటి కీలక అంశాలు ఉండాలని ఆయన సూచించారు. ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్థిక, పర్యాటక, పారిశ్రామిక, రవాణా, ఐటీ, మున్సిపల్, వ్యవసాయ, ప్రణాళికా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వారు తమ విభాగాల పరంగా చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

## జగన్ అందుకే అసెంబ్లీకి రావడం లేదు

-మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వంలో ప్రభువులయ్యారు. గత పాలకుడికి అధికారం తెలుసు తప్ప.. పరిపాలన తెలియదు. మూర?త్వంతో ప్రజలను ఇబ్బందులు పెట్టారు. రాష్ట్ర ఖజానాను దోచుకున్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని కాపాడారు. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్రంలో చిత్తశుద్ధిగా పని చేస్తుంటే వైకాపా నేతలు వక్రీకరిస్తున్నారు. జగన్ కేవలం ఓ ఎమ్మెల్యే మాత్రమే. సాధారణ ఎమ్మెల్యేకు ఇచ్చిన సమయమే జగన్‌కు ఇస్తాం. వచ్చి అసెంబ్లీలో మాట్లాడాలి. నా ఎదుట అసెంబ్లీలో 'అధ్యక్షా' అని సంబోధిస్తూ మాట్లాడటం ఇష్టం లేకే జగన్ అసెంబ్లీకి రావడం లేదు. బయట మీడియా ముందు మాట్లాడటం కాదు.. అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. జగన్ తప్ప.. మిగతా 10 మంది ఎమ్మెల్యేలు జీతాలు తీసుకుంటున్నారు. కానీ, అసెంబ్లీకి రావడం లేదు" అని అయ్యన్నపాత్రుడు అన్నారు.

# పోషక విలువల కలిగిన ఆహారం తీసుకోండి సంపూర్ణ ఆరోగ్యవంతులు కండి

కోటవీధి వైద్యాధికారి సౌమ్య

**బద్వేల్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి న్యూస్)** పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుని సంపూర్ణ ఆరోగ్య వంతులు కావాలని డాక్టర్ సౌమ్య అన్నారు. సోమవారం నాడు శీలం వారి పల్లి మరియు వల్లెల వారి పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు అంగన్వాడి సెంటర్ను పరిశీలించారు. అక్కడ వసతులను పరిశీలించి అలాగే అంగన్వాడీ సెంటర్స్ మెనూ చెక్ చేసి గర్భవతులకు ఇచ్చే ఆహారము అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు భోజన శాలను పరిశీలించి వంట చేయువారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పిల్లలకి వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి తెలుపుతూ హ్యాండ్ వాష్ గురించి చెప్పడం జరిగింది. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలన్నారు అదేవిధంగా ఏఎన్ఎంస్ ఫీల్డ్ లో ఏఎన్ఎమ్స్ ఆన్లైన్ సర్వేలను పరిశీలించి ప్రత్యేకంగా ఎన్సీడీ సర్వే పైన తొందరగా టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. హెల్త్ అసిస్టెంట్ ఎస్ శ్రీరామయ్య మాట్లాడుతూ లార్వా ఫీవర్ సర్వే ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామన్నారు దోమల వల్ల వచ్చే వ్యాధులు మలేరియా




డెంగు చికెను గునియా ఫైలేరియా బోదకాలు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు ఓవర్ హెడ్ ట్యాంకులు పరిశీలించి క్లోరినేషన్ జరిగేటట్టు చూడడం తడి ప్రదేశాలలో అబిడ్స్ చల్లడం మురికి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేస్తున్నామన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు సమృద్ధిగా ఉన్నాయని ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి వేల రూపాయల ఖర్చు చేసుకోవద్దు అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు హై స్కూల్ టీచర్స్ ఏఎన్ఎమ్స్ ఆశాలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బెస్త- తెలుగు-గంగపుత్రుల కార్తిక వనభోజన మహోత్సవ వేడుకలు

**కర్నూలు నవంబర్ 10 స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి న్యూస్)** కర్నూలు - కోడుమూరు రోడ్డులోని గంగా మాత ఆలయ ప్రాంగణం, బెస్త కమ్యూనిటీ హాల్ నందు కన్నుల పండుగ సాగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైఎస్ఆర్సీపీ కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి లు హాజరయ్యారు. బెస్త సంక్షేమ సంఘం నాయకులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్య కర్తలు,అభిమానులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ గంగా మాతకు నచ్చిన విధంగా గుడి నిర్మాణం తన చేతుల మీదుగా నిర్మించుకోవాలన్న సంకల్పంతోనే గుడి నిర్మాణం పూర్తయిన తర్వాత గంగా మాత వచ్చి కూర్చుందన్నారు. ప్రతి ఒక్కరికి గంగా మాత ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో కార్తీక వనభోజనం మహోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం గర్వంగా ఉందని నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. కార్తీక వనభోజనాలు వంటి కార్యక్రమాలు వంటివి చేపట్టడం ద్వారా ఐకమత్యం మరింత బలపడుతుం





దన్నారు. అనంతరం గంగపుత్ర నగర్ కమిటీ గౌరవ అధ్యక్షులు గోవింద స్వామి మాట్లాడుతూ కమిటీ హాలు గంగపుత్రులకు ఉందంటే అది ఎస్వీ మోహన్ రెడ్డి చొరవే అన్నారు. అవసరమైతే కమిటీ హాల్ నిర్మాణం మొదటి అంతస్తు ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు నగర అధ్యక్షులు శ్రీనివాసులు చెప్పారు. గంగపుత్రుల కార్తిక వన భోజన మహోత్సవ కార్యక్రమం 27 ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగి స్తున్నామంటే మన జాతి ఐకమత్యమే కారణం అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, వివాహ వేదిక రవి ప్రింటింగ్ ప్రెస్ రఘు రఘు, ఉపాధ్యక్షులు చిన్న సుబ్బయ్య, చిన్న పెద్దయ్య, సూరి, రాజేష్, సురేష్, సుబ్రహ్మణ్యం, ఎద్దుల వెంకటేశ్వర్లు, గణేష్, యువ నాయకులు బాలు, శివ, ఈరన్న, మహిళా విభాగం భవాని మాత తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజేతలైన వారికి ప్రోత్సాహ బహుమతులు అందజేశారు.

# వాల్మీకి బోయల ఎస్టీ అంశం మీద రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి ఎస్టీ హెూదా కల్పించాలి





అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ, అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఏపీవీబీఎస్

**కర్నూలు నవంబర్ 10 స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి న్యూస్)** కర్నూలు వేదికగా వివిధ సంఘాల, నాయకుల మద్దతుతో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన వాల్మీకి బోయలతో నేడు రెండు వేల మంది వాల్మీకి బోయలతో ధృఢ సంకల్ప దీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని అనేక గ్రామాలకు చెందిన వాల్మీకి నాయకులు వేల మంది మాకు మోసం జరిగింది కోల్పోయిన రాజ్యాంగ హక్కు తిరిగి ఇవ్వాలి అని గళం వినిపించడం జరిగింది. సాక్ష్యాత్తు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట ఇచ్చారు. మరి ఎందుకు నిలబెట్టుకోవడం లేదు అని ప్రశ్నించారు, కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉన్నందున ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి అని కోరారు. ఏపీవీబీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీ ప్రకారం ఎస్టీ హెూదా పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. వాల్మీకి సంఘాలన్ని ఏకమై పోరాడడానికి పూర్తి స్థాయిలో సిద్ధంగా వున్నారని త్వరలో లక్ష మంది తో సభ ఏర్పాటు చేస్తాం అన్నారు, ఎస్టీ హెూదా పునరుద్ధరణ, యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, కార్పొరేషన్ కు నిధులు, వాల్మీకి భవనాలు ఏర్పాటు, తలారి వ్యవస్థ పునరుద్ధరణ, వాల్మీకి బోయల జనగణన, రౌడీ షీట్ల తొలగింపు వంటి చర్యలు వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధృఢ సంకల్ప దీక్ష వాల్మీకి బోయ చరిత్ర లో కీలకం అని రాజ్యాంగ హక్కు సాధించి వాల్మీకి బిడ్డల అభ్యున్నతి వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు వాల్మీకి అర్జున్ మరియు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర నాయకులు ,సంఘాలకు అతీతంగా రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర నలమూల నుంచి సీనియర్ నాయకులు యువ నాయకులు వాల్మీకి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ధృఢ సంకల్ప దీక్షకు మద్దతు ఇచ్చి మేము సైతం మన జాతి ఎస్టీ రిజర్వేషన్ ను సాధించుకోవడానికి ఎక్కడికైనా దేనికైనా సిద్ధంగా వున్నాము ఎస్టీ సాధనకై మీ వెంట నడుస్తామని సంఘీభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వలసల రామకృష్ణ, నల్లబోతుల రమానాయుడు, చింతకాయల నరేష్, సత్యసాయి జిల్లా రమేష్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు మాధవయ్య, యూత్ వింగ్ క్రాంతి,నాగినేని గోవిందు, తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు,బేతంకృష్ణ,తలారి కృష్ణ, శేఖర్, సోమల గూడూరు రాముడు మరియు అన్ని గ్రామాల, మండలాల, జిల్లా వాల్మీకులు పాల్గొన్నారు .

## ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకి శిక్షణ వెంటనే ప్రారంభించాలి ఏఐవైఎఫ్

**కర్నూలు నవంబర్ 10 స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి న్యూస్)** అఖిల భారత యువజన సమాఖ్య ( ఏ ఐ వై ఎఫ్ ) రాష్ట్ర సమితి పిలుపుమేరకు 2022లో ఎంపికైన పోలీస్ కానిస్టేబుళ్ల అభ్యర్థులకి శిక్షణ తక్షణమే ప్రారంభించాలని ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ సిరి గారికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ శ్రీరాములు, కె శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం హాయంలో రాష్ట్ర పోలీస్ శాఖ 2022 నవంబరులో 6100 కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి, పరీక్షలు, ఫిజికల్, మెయిన్స్, మెడికల్ ప్రక్రియలు పూర్తిచేసినప్పటికీ ఇప్పటివరకు శిక్షణ ప్రారంభించకపోవడం శోచనీయం అన్నారు ఎంపికైన 6,100 మంది అభ్యర్థులు అర్హత సాధించి నాలుగేళ్లు గడిచినా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా శిక్షణ నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఆలస్యం వల్ల యువత నిరుత్సాహానికి, ఆర్థికమానసిక ఇబ్బందులకు గురవుతోందని పేర్కొన్నారు ఈ సమస్య 6, 100 మంది అభ్యర్థులే కాకుండా వారి కుటుంబాల ఆవేదన కూడా ఉందన్నారు కావున రాష్ట్ర



ప్రభుత్వం స్పందించి వెంటనే వారికి శిక్షణను ప్రారంభించడంతోపాటు రాష్ట్రంలో పోలీస్ శాఖ లో ఖాళీగా ఉన్న పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బి నాగరాజు, నగరనాయకులు చంటి ఉషన్ తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలి 17వ కార్తిక వనభోజన మహోత్సవ కార్యక్రమం




**కర్నూలు నవంబర్ 10 స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి న్యూస్)** నేడు తమ సంఘ సభ్యులందరికీ భావిస్తున్నామని పద్మశాలి సంఘ ఉపాధ్యక్షులు కస్తూరి ప్రసాద్ పేర్కొన్నారు. పద్మశాలి 17వ కార్తిక వనభోజన మహోత్సవ కార్యక్రమం సుంకేసుల రోడ్డులోని గార్డెన్ ప్రాంగణంలో పద్మశాలి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉసిరిక చెట్టు కింద ప్రత్యేక అలంకరణలోని మహా విష్ణువు.. తులసి మాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాలు ప్రారంభించినట్లు కస్తూరి ప్రసాద్ చెప్పారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ సంజీవ్ కుమార్, డాక్టర్ చెన్న ఆంజనేయులు, ఎర్రనాగు శేషయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కస్తూరి ప్రసాద్ మాట్లాడుతూ కార్తిక వనభోజన మహోత్సవ కార్యక్రమానికి సంఘ బాంధవులు వేలాదిగా తరలి రావడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. హాజరైన ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసి విజయ వంతం చేశామన్నారు. ఇందుకు ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు కస్తూరి వేమయ్య, ప్రధాన కార్యదర్శి మేడం సుంకన్న, కోశాధికారి గుర్రం శివప్రసాద్, కార్య దర్శి గోవిందు, చీమ బండి హరి ప్రసాద్, శిరసాల లక్ష్మీనారాయణ, కాల్వ సుజిత్ కుమార్, గోరంట్ల లక్ష్మీనారాయణ, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆమదాలవలస లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :**ఆమదాలవలస మెట్టెక్కివలస మెయిన్ రోడ్డులో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ పాల్గొని కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండకట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నమ్మించి మోసం చేస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయంతో సామాన్య , పేద , మధ్య తరగతి వర్గాలకి అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల నిర్ణయాన్ని వ్యతిరేకించేందుకు కోటి సంతకాల సేకరణ రూపంలో వైసిపి కంకణం కట్టుకుంది అని పేద విద్యార్థులకు వైసిపి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు... ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టాంటన్ తెలుగు స్మారక బాప్టిస్ట్ సంఘం 66 వ వార్షికోత్సవ





**కర్నూలు నవంబర్ 10 స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి న్యూస్)** కర్నూలు పట్టణంలో స్టాంటన్ చర్చి మహాసభలు విజయవంతం అయ్యాయని ముఖ్య అతిథిగా రెవరెండ్ డాక్టర్ వి సత్య రంజన్ పాల్గొన్నార అని స్టాండన్ స్మారక తెలుగు బాప్టిస్ట్ సంఘం సభ్యులు రెవరెండ్ డాక్టర్ గంటా కరుణ సాగర్, ఎస్ రవిచంద్ర కాంత్ తో పాటు కమిటీ సభ్యులు సంఘ సభ్యులు తెలిపారు. స్టాంప్టన్ స్మారక తెలుగు బాప్టిస్ట్ సంఘం 66వ సంఘ వార్షికోత్సవ మహాసభలు నవంబర్ 7,8,9 తేదీలలో జరిగాయని, వివిధ కార్యక్రమాలతో ముగిశాయని చెప్పారు. 3 రోజులపాటు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా దైవ ప్రణాళిక- సంఘ స్పందన,మూల వాక్యము చేపట్టారు. 7వ తేదీ సాయంత్రం బహిరంగ ప్రార్ధన కూటము ఎం -1615 ఆధ్వర్యంలో సువార్త సంగీత విభావరి ఏర్పాటు చేశారు. 8న 66వ సంఘ వార్షికోత్సవ ఆరాధన కార్యక్రమం ఉదయం 10 నుండి ప్రారంభించినట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు బహిరంగ ప్రార్ధన కూటము చేపట్టారు. 9న ఉదయం 10 గంటల నుండి సంఘ ఆరాధన కార్యక్రమాలు ప్రేయర్ హాలు నందు సాగాయి. సాయంత్రం 6 గంటల నుండి ప్రేయర్ హాలు నందు బహిరంగ ప్రార్ధన కూటము నిర్వహించి.. ప్రత్యేక ఆహ్వానితులను సంఘం తరపున ఘనంగా సత్కరించి సన్మానించారు. అంతకుముందు డాక్టర్ విలియం ఆర్థర్ స్టాంటన్ వారి క్లుప్త జన్మ చరిత్ర హాజరైన వారందరికీ అర్థవంతమైన రీతిలో వివరించారు.

## మొంథా తుఫాను ప్రభావం పరిశీలించిన జిల్లా కలెక్టర్



**బాపట్ల నవంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంథా తుఫాను ప్రభావంతో బాపట్ల జిల్లాలో దెబ్బతిన్న పంట పొలాలు, కాలువలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సోమవారం కారంచేడు మండలంలో పరిశీలించారు. కారంచేడు పరిసర ప్రాంతాలలో పంట నష్టాలు, కొమ్మురు కాలువకు గండి పడిన ప్రాంతాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం స్వర్ణ గ్రామానికి చేరుకొని స్వర్ణ కాలువ పొంగి కొమ్మూరు కెనాల్లో కలిసిన ప్రాంతాన్ని పరిశీలించారు. అలాగే కప్పల వాగు, పర్చూరు వాగులకు గండ్లు పడిన ప్రాంతాలను కూడా అధికారులు కలిసి పరిశీలించారు. జిల్లాలో నష్టాలు ఎక్కువగా ఉన్న చోట్ల పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి, కేంద్ర బృందం పర్యటనకు అనుగుణంగా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నం, డ్రైనేజీ ఈఈ మురళీకృష్ణ, కారంచేడు తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవోతో పాటు సంబంధిత శాఖల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయండి..



**బద్వేల్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలం గొంటువారిపల్లెలో పొలాలకు వెళ్లే రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయి. 20 సంవత్సరాలుగా పట్టించుకుండే వారు లేక అధ్వాన్నంగా తయారయ్యాయని రైతులు వాపోతున్నారు. సచివాలయం వెనకాల ఉన్న పొలాలకు వెళ్లే రోడ్డు మొత్తం కంపచెట్లతో మూసుకుపోయిందని,ఆ రోడ్డులో ట్రాక్టర్ వెళితే మనుషులు పక్కకు తొలిగే వీలు లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.సుమారు 15-20 అడుగులు ఉన్న రోడ్డు 7-10 అడుగులకు చెట్లతో కుదించుకుపోయింది.పొలాలకు వెళ్లే రైతులు,గొర్రెల,బర్రెల కాపరులు,ఆ రోడ్డు లో వెళ్లాలంటే నే చింతిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డును బాగుచేయలని రైతులు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులను పరామర్శించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్

**. ఆర్థిక సహాయం అందించిన జిల్లా తెలుగు యువత నాయకులు నామా సురేంద్ర కుమార్**



**తాళ్లపూడి, నవంబర్ 10, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం కాలేజీ జంక్షన్ వద్ద ఇటీవల ద్విచక్ర వాహనం ఢీకొని సాయిస్ఫూర్తి హాస్పిటల్లో వైద్యం పొందుతున్న విద్యార్థులను ఎస్సీ కమిషన్ చైర్మన్ మాజీమంత్రి కె ఎస్ జవహర్ పరామర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు జరిగిన ప్రమాద ఘటనపై ఆరా తీశారు. స్కూల్ నుంచి ఇంటికి వెళ్లడానికి బయటికి వచ్చిన విద్యార్థులు ప్రమాదానికి గురి కావడం చాలా బాధాకరమన్నారు. విద్యార్థులకు తమ వంతు సాయంగా జిల్లా తెలుగు యువత నాయకులు నామా సురేంద్ర కుమార్ ఆర్థిక సహాయం అందించారు. విద్యార్థులు పరామర్శించిన వారిలో ఆత్కూరి .రాంబాబు,వేగి. చిన్నా, సిద్దన .రాధాకృష్ణ, నక్కా. చిట్టిబాబు ఉన్నారుద

## కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం కార్తీక వన భోజన మహోత్సవ వేడుకలు



**కర్నూలు నవంబర్ 10 స్టాఫ్ రిపోర్టర్ ప్రజా జ్యోతి న్యూస్** అఖిల భారతీయ కరివేన నిత్య అన్నదాన సత్రం- శ్రీశైలం వారి సౌజన్యంతో కర్నూలు నగరంలోని సంకల్ బాగ్.. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్లు నగర అధ్యక్షులు సందేల్ చంద్రశేఖర్, సంఘ పెద్దలు దుర్గా ప్రసాద్ లు సంయుక్తంగా తెలిపారు.ప్రధాన కార్యదర్శి చల్లా నాగరాజు, గౌరవాధ్యక్షులు దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు శ్యాం సుందర్ శర్మ, ఉప కార్యదర్శి నాగులవరం రాజశేఖర్, సలహాదారులు టీ. రవిచంద్ర శర్మ, కృష్ణ జ్యోతి, ఈసీ సభ్యులు పద్మనాభరావు, సుబ్ర హ్మణ్యం, ధారవాడ ఆనందరావు, ప్రసాదరావులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య అతిథులు డాక్టర్ వేణు గోపాల్, డాక్టర్ చంద్రశేఖర్, కల్కుర చంద్రశేఖర్, ఇంటలిజెన్సీ ఎస్ఐలు శివ ప్రసాద్, ఏవి రమణ,చిట్టిబొట్ల భరద్వాజ శర్మ, ఎస్కె శ్రీనివాస రావు తది తరులు హాజరైనట్లు చెప్పారు. నగర బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గత 2 దశాబ్దాలుగా కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది అందరి ఆరోగ్య పరి రక్షణలో భాగంగా మెడికవర్ వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఆలయ అభివృద్ధిలో ఆలయ కమిటీ, కార్యవర్గం, కోర్ కమిటీ సభ్యులు అందరి ఐకమత్యంతో దినదిన అభివృద్ధి సాధిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాటల పోటీలు, క్రీడా పోటీలు ఏర్పాటు చేసి, విజేతలు అయిన వారికి ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

## ద్విచక్ర వాహనం డ్రైవింగ్ చేసే యువతకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై టి రామకృష్ణ




**తాళ్లపూడి ,నవంబర్ 10,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం కాలేజీ వద్ద పోలీస్ డ్రైవ్ నిర్వహించిన తాళ్లపూడి ఎస్సై. టి రామకృష్ణ. ఇటీవల విద్యార్థులు బైక్ యాక్సిడెంట్ కి గురయ్యారు. ఇటువంటి సంఘటన మరలా పునరావృతం కాకుండా కాలేజీ సమయాల్లో ఉదయం, సాయంత్రం ఈ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందని ఎస్సై. తెలిపారు. వేగంగా వచ్చే మోటార్ సైకిల్ మరియు లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న ఆకతాయలను స్టేషన్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు

## విద్యార్థిని మరణానికి కారణమైన శ్రీ చైతన్య యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**ఏఐఎస్ఎ జిల్లా కన్వీనర్ బండి అనిల్ కుమార్**



**బద్వేల్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప నగరంలోని చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న శ్రీ చైతన్య కె -7 విద్యాసంస్థలో సోమవారం ఉదయం జస్వంతి అనే 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెందడం జరిగింది. పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యార్థినిని ప్రైవేట్ హాస్పిటల్లో తిప్పి చివరి క్షణంలో రిమ్స్ హాస్పిటల్ కు తరలించి పోస్టుమార్టానికి తీసుకువెళ్లడం జరిగింది. ఇదంతా అమ్మాయి చనిపోయిన తర్వాత తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం దుర్మార్గమని వారన్నారు. విద్యార్థిని మరణానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల యజమాన్యం కారణం. కావున జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అసలైన దోషులను పట్టుకొని వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో ఏఐఎస్ఎ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని వారు డిమాండ్ చేశారు.

## కన్నుల పండువగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

**- అయ్యప్ప శరణు ఘోష తో మారు మ్రోగిన ప్రాంగణం**

**- పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం , వాణీ దంపతులు**



**ఆమదాలవలస, ప్రజా జ్యోతి న్యూస్ :**హర హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఆమదాలవలస మండలం జొన్నవలస గ్రామంలో కన్నుల పండువగా జరిగింది. గ్రామ సర్పంచ్ గుంట అనీల్ ( కన్నేస్వామి) అయ్యప్ప స్వామి పడిపూజ,బిక్ష కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురు స్వామి మాలధారణ గురుస్వామి ఎడ్ల రమణయ్య ఆధ్వర్యంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకాలు, నెయ్యాభిషేకం,పలు రకాల పండ్ల రసాలు, పుష్పాభిషేకాలతో పాటు పదునెట్టాంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ ,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం, తోగరామ్ సర్పంచ్,తమ్మినేని సతీమణి వాణీ సీతారాం,యువనేత కత్తి స్వామి అయినటువంటి తమ్మినేని చిరంజీవి నాగ్ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పడిపూజకు అయ్యప్ప స్వాములు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామియే శరణం అయ్యప్ప,స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామ స్మరణతో ఆ ప్రాంగణం అంతా మారు మ్రోగింది. స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడారు. 18 మెట్లను పూలతో అలంకరించి ,కర్పూర దీపాలు వెలిగించి పడి పూజ చేశారు. అనంతరం బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తమ్మినేని విద్యాసాగర్ , సన్నిధానం గురుస్వామి బొడ్డేపల్లి సూర్యారావు (బుజ్జి ) , భవానీలు , స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చెత్త తొలగింపు




**తాళ్లపూడి, నవంబర్10,ప్రజాజ్యోతి న్యూస్** వేగేశ్వరపురం గ్రామంలో ఉన్న వినాయకుడి గుడి దగ్గర నుండి అన్నదేవరపేటకు వెళ్ళే పుంత రోడ్డు ప్రక్కన గ్రామము నుండి సేకరించిన చెత్త రోడ్డు పైన పేరుకుపోవుట వలన రైతులు తమ పొలాలకు వెళ్ళుటకు ఇబ్బందులు కలుగుచున్నవని పలువురు పంచాయతీ కి వచ్చి తెలిపారు.దీనిపై సర్పంచ్ కొమ్మిరెడ్డి పరుశ రామారావు వెంటనే స్పందించి చెత్తను తొలగించే ఏర్పాట్లు చేసారు. రైతులకు ఇబ్బంది లేకుండా చెత్తను తొలగించినందుకు సర్పంచ్ కు రైతులు ధన్యవాదాలు తెలియజేశారు

## డ్రోన్ కంటికి చిక్కిన పేకాట దందా



**బాపట్ల నవంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా చీరాల మండలంలో గుబురు చెట్ల నీడలో రహస్యంగా సాగుతున్న పేకాట బాసులపై రూరల్ పోలీసులు మెరుపు దాడి చేశారు. నక్కలవారి పాలెం గ్రామ తోటల్లో పేకాట జరుగుతోందన్న అనుమానంతో సోమవారం ఎస్ఐ ఏ. చంద్రశేఖర్ సిబ్బందితో కలిసి డ్రోన్ సర్వైలెన్స్ నిర్వహించగా, కొందరు వ్యక్తులు కార్డులు ఆడుతున్న దృశ్యాలు కనిపించాయి. వెంటనే దాడి చేసి 14 మందిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.1,69,940, నగదు, 14 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.జిల్లా వ్యాప్తంగా అనుమానాస్పద ప్రదేశాలపై నిరంతర డ్రోన్ పర్యవేక్షణ కొనసాగుతుందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పోలీసులు తీసుకున్న చాకచక్య చర్యను ఆయన అభినందించారు. పేకాట, కోడిపందాలు మొదలైనవి గమనించిన ప్రజలు డయల్ 112కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## మీల్కసింగ్ ఓపెన్ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పతకాలు సాధించిన కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు



**ప్రజా జ్యోతి రిపోర్టర్...**పామిడి మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిర్వహించిన మిల్కా సింగ్ ఓపెన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో అండర్ 16 బాలుర విభాగంలో నితేష్ షాట్ పుట్ - బంగారు పతకం, 100మీటర్ల పరుగు పందెం లో బంగారు పతకం, లాంగ్ జంప్ లో బంగారు పతకం సాధించగా, హారిక అండర్ -19 బాలిక విభాగం 800 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం మరియు నిత్య అండర్-16 బాలికల 16 విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం, అండర్- 14 బాలుర విభాగం 60 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం,4ఐ100 రిలే పరుగు పందెంలో బంగారు పతకం, అండర్ 16 బాలుర విభాగంలో నితేష్ కాంస్య పతకం సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను మరియు పిఈటి వెంకటరమణను పాఠశాల కరస్పాండెంట్ ఆర్.అనురాధ రెడ్డి,ఇన్చార్జ్ కే.శశికళ, తైక్వాండో మాస్టర్ తులసిరామ్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఉమామహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్** :ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో వెలసియున్న శివాలయంలో కార్తీక మాస మూడవ సోమవారాన్ని పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బంకుపల్లి దుర్గా శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యవ వేకువజాము నుండి పాలాభిషేకం ,వివిధ ద్రవ్యాలతో వేద మంత్రాలతో అభిషేకాలు నిర్వహించారు. వీటితో పాటు గేదెలవాని పేట జంక్షన్ వద్ద ఉన్న ఉమా మహేశ్వర స్వామి ఆలయం లో మహేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరారు.

## ఎంబీబీఎస్ లో సీటు సాధించిన చైతన్య భారతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ........



**చాగలమర్రి , నవంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )** చాగలమర్రి పట్టణంలోని చైతన్య భారతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి చాగలమర్రి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పసల సాయి చరణ్ ఎంబిబిఎస్ లో సీటు సాధించడం జరిగింది. విషయం తెలుసుకున్న పాఠశాల, కరస్పాండెంట్, ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు ఆ విద్యార్థిని అభినందించడం జరిగింది.

## రామచంద్రాపురం వి.ఏ.ఓ దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

**-ఎ.పి.ఎం వేదకుమారి ఆధ్వర్యంలో వి.ఎ.ఓ లు అధికారులకు పిర్యాదు**



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి మండలం రామచంద్రాపురం గ్రామ వి.ఎ.ఓ కాకాడ కృష్ణమ్మపై దాడి చేసిన అంగన్వాడీ ఆయా కుటుంబ సభ్యులుపై చర్యలు తీసుకోవాలని వెలుగు ఏపీఎం శరకణం వేదకుమారి ఆధ్వర్యంలో మండలంలోని పలువురు వి.ఎ.ఓ లు, ఎంపీడీఓ,భావిశెట్టి హరికృష్ణకు, తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసీల్దార్ కె సాయి కిరణ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామచంద్రాపురం గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయాగా పని చేస్తున్న కాతేటి లక్ష్మి 2023 డిసెంబర్ నెలలో ఉన్నతి పథకంలో 50వేల రూపాయలు రుణం తీసుకుని ఇంతవరకు ఒక రూపాయి కూడా చెల్లించలేదన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 6 న రుణాల రికవరీ కి వెళ్ళిన కాకాడ కృష్ణమ్మ పై కాతేటి లక్ష్మి ఆమె భర్త కాతేటి ఏసుబాబు దాడి చేయడం జరిగింది అన్నారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో గ్రామాల్లో విధులు నిర్వహించడం కష్టమవుతుందని పలువురు వి.ఎ.ఓ లు అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ లు బుల్లియ,ఎన్ శాంత,వి.ఎ.ఓ లు దిమ్మల మేరీ, బి యశోద కృష్ణప్రియ, డి చిన్ని, పి నాగ వీర దుర్గ, మండలంలోని పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

# ఇటలీ యువతికి దర్శనమిచ్చిన వీరబ్రహ్మేంద్ర స్వామి

ఆమె గీసిన చిత్రంతో ఆశ్చర్యం!



**నవంబర్ 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దివ్య చరిత్ర, కాలజ్ఞాన రహస్యాలను ఆయన ఎనిమిదో తరం వారసుడు వీరభట్లయ్య స్వామి వెల్లడించారు. స్వామివారి మఠం వద్ద అనుభవమయ్యే అద్భుతాలు, జీవసమాధి విశేషాలు, అలాగే భవిష్యత్ కాలజ్ఞానంలోని కరోనా, లాతూర్ భూకంపం వంటి వాస్తవమైన అంశాలను వివరించారు. శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గురించి తెలియని వారు ఉండరు. ఆయన దివ్య చరిత్ర, భవిష్యత్ కాలజ్ఞానం తెలుగు ప్రజల జీవితంలో అంతర్భాగంగా నిలిచిపోయాయి. ఆయన ఎనిమిదో తరం వారసుడైన వీరభట్లయ్య స్వామి.. వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఎన్నో అద్భుతమైన విషయాలను వెల్లడించారు. వీరభట్లయ్య స్వామి తెలిపిన ప్రకారం వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం వద్ద ఒక అద్భుతమైన దివ్యశక్తి ఉంటుందని, ఎవరు దర్శనానికి వెళ్లినా మంచి జరుగుతుందని చాలా మందికి అనుభవమట. దీనికి నిదర్శనంగా ఆయన ఒక విదేశీ యువతి గురించి వివరించారు. ఇటలీ నుంచి వచ్చిన ఇలిష్కా అనే యువతి, బ్రహ్మం గారి గురించి విని మఠానికి వచ్చి పది నుంచి ఇరవై రోజులు అక్కడే గడిపిందట. ప్రతిరోజూ ధ్యానం చేసుకునే ఆమెకు మూడవ రోజున స్వామివారు దర్శనమిచ్చారని.. పాలు, పండ్లతో మూడు రోజులు ఉపవాసం ఉండమని ఆదేశించారని చెప్పారు. ఆమెకు కలలో పింక్ రంగులో, తేజస్సుతో, చక్కని గడ్డం, వెంట్రుకలతో స్వామి కనిపించగా, ఒక చిత్రకారిణి అయిన ఆమె ఆ రూపాన్ని చిత్రించి చూపగా, అది నిజంగా వీరబ్రహ్మేంద్ర స్వామి రూపమే అని ధృవీకరించారట. ఈ అనుభవం ఆ యువతిలో స్వామివారిపై అపారమైన భక్తిని పెంచిందని వీరభట్లయ్య స్వామి పేర్కొన్నారు. విదేశీయురాలు మన హిందూ సంప్రదాయాన్ని పాటించి, స్వామివారి దివ్యశక్తిని అనుభవించడం గొప్ప విషయం అని వీరభట్లయ్య స్వామి చెప్పారు. మఠం వద్ద జరిగిన మరో అద్భుతం రాత్రిపూట గంటలు మోగడం. మధ్యాహ్నం 12:30 నుంచి 1:00 గంటల మధ్యలో స్వామివారికి పూజ, మహానైవేద్యం పెట్టి హారతి ఇస్తారు. గతంలో రాత్రి 1:00 లేదా 1:30 గంటల సమయంలో అదే గంటల శబ్దం వినిపించేదట. ఆ సమయంలో తలుపులు తీసినా తెరచుకునేవి కాదని, పూజ తర్వాతే తెరుచుకునేవని స్థానికులు, వీరభట్లయ్య స్వామి తాతగారు, నాన్నగారు చెప్పేవారట. తలుపులు తెరుచుకున్న తర్వాత తడి పాదాలు కనబడేవని, అంటే పక్కనే ఉన్న కొండలో తపస్సు చేసుకునే రుషులు రాత్రిపూట బ్రహ్మం గారికి పూజ చేసేవారని భక్తులు నమ్ముతారు. వీరబ్రహ్మేంద్ర స్వామి సమాధిలో వెలిగే దీపం విశేషం. ఆయన జీవసమాధి అయ్యేటప్పుడు స్వయంగా వెలిగించిన దీపం అది. అప్పటి నుంచి నేటికీ ఆ దీపం నిరంతరం వెలుగుతూనే ఉంది. ప్రతిరోజూ దానికి నూనె, వత్తులు మారుస్తున్నప్పటికీ, ఆ వెలుగు స్వామివారి దివ్యజ్యోతిగా భావిస్తారు. ఈ దీపం భవిష్యత్తులో కరెంటు వస్తుందని, విద్యుత్ దీపాలు ఉంటాయని స్వామివారు ఆనాడే సూచించారని వీరభట్లయ్య స్వామి తెలియజేశారు. ఈ జ్యోతి కాటుకను ఆరోగ్య సమస్యల నివారణకు భక్తులు ఉపయోగిస్తారు. స్వామివారి జీవసమాధి ఒక అరుదైన విషయం. ఆయన జీవంతో ఉండగానే సమాధి అయ్యారు కాబట్టే ఆయన సతీమణికి పసుపు కుంకుమలు తీయకూడదని చెప్పారని, నేటికీ ఆయన సమాధిలో జీవంతో ఉన్నాడని భక్తులు విశ్వసిస్తారు. ఒకసారి బ్రహ్మం గారి మూడవ కుమారుడు పోతులూరి స్వామి, తన తల్లి పసుపు కుంకుమలు తీయకపోవడం హిందూ సంప్రదాయానికి విరుద్ధమని భావించి, కోపంతో సమాధిని తెరిపించారట. లోపల స్వామివారు తపస్సు చేసుకుంటూ కనిపించగా, పుత్రుడు కాబట్టి శాపం పెట్టి వదిలివేశారని, వేరొకరైతే భస్మమై ఉండేవారని చెప్పి, ఆ శాపం వల్ల పోతులూరి స్వామి పద్నాలుగు సంవత్సరాలు కఠోర తపస్సు చేసి చివరకు బ్రహ్మం గారి సమాధి ఎదురుగా జీవసమాధి అయ్యారని వీరభట్లయ్య స్వామి వివరించారు. వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానం విశేషమైనది. ఆయన మూడు లక్షల ముప్పై రెండు వేల గ్రంథాల కాలజ్ఞానాన్ని రాశారని చెబుతారు. అందులో ఇప్పటివరకు కొంత మాత్రమే జరిగిందని, ఇంకా చాలా జరగాల్సి ఉందని వీరభట్లయ్య స్వామి పేర్కొన్నారు. కరోనా మహమ్మారి గురించి ఆయన ముందే ఊహించి, "ఈశాన్యమందు విషగాలి వచ్చి విపరీత జనం చచ్చేను" అని రాశారట. ఈశాన్యం అంటే చైనా, విషగాలి అంటే వైరస్ అని వ్యాఖ్యానించారు. అలాగే, భూకంపాలు, సునామీలు వస్తాయని కూడా చెప్పారు. 2005లో లాతూర్, మహారాష్ట్రలో వచ్చిన భూకంపం గురించి ఆయన "భాద్రపద మాసం మందార వారమున శనివారమున నాలుగు 15 నిమిషములకు నాలుగు పక్కల నాలుగు ఊర్లు అదిరినవి" అని కచ్చితంగా మాసం, వారం, తేదీ, సమయంతో సహా రాశారని వీరభట్లయ్య స్వామి ఉదాహరించారు. ఆయన మళ్లీ వీర వసంత రాయలుగా పుడతారని, అప్పుడు యాగంటి బసవయ్య రంకె వేస్తుందని, తెల్ల కాకి పుడుతుందని చెప్పిన సూచనలు కూడా నిజమయ్యాయి. ఇవన్నీ స్వామివారి అసాధారణ దార్శనికతకు నిదర్శనం. అటువంటి మహనీయుడు భారతదేశంలో, ముఖ్యంగా మన ఆంధ్రలో పుట్టడం తెలుగు ప్రజల అదృష్టమని వీరభట్లయ్య స్వామి అన్నారు. ఆయన వంశంలో పుట్టడం తమకు పుణ్య సుకృతమని, ఆయన గురించి చెప్పే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# ప్రజలకు కావలసింది అభివృద్ధి రాజకీయ కక్షలు కాదు

\- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్

**నవంబర్ 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు పట్టణంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ఎస్. ఇర్ఫాన్ భాషా విలేఖల సమావేశం నిర్వహించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల ఆరోపణలతో ప్రజల్లో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశానని ఆయన తెలిపారు. కొద్ది రోజులుగా పరస్పర ఆరోపణలు ఎక్కువైపోయాయని, ఆ నలుగురు నాయకులు ప్రొద్దుటూరు అభివృద్ధికి అడ్డుగా మారారని ఇర్ఫాన్ భాషా వ్యాఖ్యానించారు. గత 40 సంవత్సరాలుగా ఇద్దరు నాయకులు ఎమ్మెల్యేలు అయ్యారు. అయినా పట్టణంలో మౌలిక సదుపాయాలు అందలేదు, అని ఆయన విమర్శించారు. నాడు రాజశేఖర్ రెడ్డి హయాంలో కేటాయించిన నిధులు వెనక్కి వెళ్లిపోయాయని, జగన్ హయాంలో కూడా అభివృద్ధి ఆగిపోయిందని పేర్కొన్నారు. పట్టణంలో అవినీతి, అసాంఘిక కార్యకలాపాలు పెరగడం ఆందోళన కలిగించే అంశమని ఆయన అన్నారు. "టిడ్కో, జగన్ అన్న కాలనీలు పూర్తిగా విఫలమయ్యాయి. ఈరోజు ఆ ప్రాంతాల్లో పరిస్థితి ఏంటో ప్రజలు ప్రశ్నిస్తున్నారు". కూరగాయల మార్కెట్, నూతన మంచి నీటి పైప్ లైన్, పారిశుధ్యం సంగతేంటి అని ఇర్ఫాన్ భాషా ప్రశించారు. జూదంపై మాట్లాడుతూ, జూదం ఒక మహమ్మారి లాంటిది. దానిని అరికట్టే బాధ్యత పూర్తిగా పోలీసులదే. పోలీసులు ప్రజల కోసం పని చేయాలే తప్ప నాయకుల కోసం కాదు, అని ఆయన అన్నారు. జూదం నియంత్రణకు గేమింగ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని, జూదం అరికట్టేందుకు పోలీసులకు వినతిపత్రం ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ప్రొద్దుటూరులోనే ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు ఎందుకు జరుగుతున్నాయి? రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో లేని పరిస్థితి ఇక్కడ ఎందుకు ఉంది? దీనిపై ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాలి, అని ఆయన ప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్వహించిన మున్సిపల్ ఎగ్జిబిషన్‌కు సంబంధించిన బకాయిలు ఇప్పటికీ మున్సిపాలిటీకి చెల్లించాల్సి ఉందని ఇర్ఫాన్ భాషా తెలిపారు. ఆ బకాయిలు 50 లక్షల రూపాయలకు పైగా ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితిలో మున్సిపాలిటీ నిధులతో ఆ బకాయిలను తీర్చుకోవడం చాలా బాధాకరం, అని ఆయన అన్నారు. దీనిపై ఇప్పటికే మున్సిపల్ శాఖ అధికారులకు పిర్యాదు చేశానని, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఈ అంశంపై దీక్ష చేయడం ఆశాజనకమని అభిప్రాయపడ్డారు. అయితే, "ప్రజా సమస్యలపై మాట్లాడని నాయకులు ఇప్పుడు వ్యక్తిగత ఆరోపణలకే పరిమితమయ్యారు," అని ఆయన విమర్శించారు. "అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారికి టికెట్ ఇవ్వబోమని ప్రకటించగల ధైర్యం ఎవరైనా పార్టీ నాయకుడికి ఉందా?" అని సవాలు విసిరారు. "ప్రజలకు కావలసింది అభివృద్ధి, రాజకీయ కక్షలు కాదు," అని స్పష్టం చేశారు. "ప్రొద్దుటూరులోని కొత్తపల్లి పంచాయతీతో పాటు పలు ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. పట్టణ అభివృద్ధికి అన్ని పార్టీలు రాజకీయాలను పక్కనపెట్టి ముందుకు రావాలి," అని ఇర్ఫాన్ భాషా పిలుపునిచ్చారు. ఇద్దరు నాయకులు 40 ఏళ్లుగా ప్రొద్దుటూరును తమ రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకున్నారని, ప్రజల మౌలిక సదుపాయాలపై ఒక్క అడుగు ముందుకు వేయలేదని అన్నారు. ప్రొద్దుటూరులో రోడ్లు, డ్రైనేజ్, నీటి సమస్యలు, ఉద్యోగావకాశాలు వంటి అంశాలు




అలాగే ఉన్నాయని విమర్శించారు. ప్రజలు అభివృద్ధి కోరుతున్న ఈ సమయంలో, ఇద్దరు నేతలు ఆరోపణలు ప్రత్యారోపణలతో సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. "ప్రజలతో మమేకమై పనిచేయాలి కానీ, వ్యక్తిగత లావాదేవీలపై రాజకీయాలు చేయడం సరికాదు" అని వ్యాఖ్యానించారు. ప్రొద్దుటూరు పట్టణంలో పెరుగుతున్న జూదం, మద్యం వ్యసనాలపై ప్రజల్లో ఆందోళన నెలకొన్నదని, ఈ అసాంఘిక కార్యక్రమాలను అరికట్టాలని పోలీసులకు వినతిపత్రం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎగ్జిబిషన్ నిధులపై అవకతవకల ఆరోపణలు చేసి దీక్షలు చేపట్టడం రాజకీయ ప్రదర్శన కాదా అని ప్రశ్నించారు. ఈ నిధులు ప్రజా సొమ్ము కాబట్టి పారదర్శకతతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. "ప్రొద్దుటూరును అవినీతి, అసాంఘిక కార్యక్రమాల బాటలో నడిపే వారిని ప్రజలు క్షమించరు. మన ప్రొద్దుటూరును మనమే అభివృద్ధి చేసుకోవాలి. మనకోసం ఎవరు రారు. ప్రొద్దుటూరును మార్చుకోవాలంటే 40 సంవత్సరాల నుండి పరిపాలిస్తున్న నాయకులను మార్చాలసిన అవసరం ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేసారు ఇర్ఫాన్ బాషా.

# వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్లను విడుదల చేసిన ఎంపీపీ నారాయణ రెడ్డి,మండల కన్వీనర్ రామచంద్రా రెడ్డి


**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** వైస్సార్సీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఉరవకొండ మాజీ వై విశ్వేశ్వరరెడ్డి సూచనలు మేరకు 12/11/2025 బుధవారం 10గంటలకు ఉరవకొండ లో జరుగు మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ర్యాలీ ని జయప్రదం చేయండి రాష్ట్ర ఎంపీపీ ల సంఘము కార్యదర్శి కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపుతో మేరకు ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పై విశ్వేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12 వ తేదీన ఉరవకొండ నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించే ర్యాలీ పోస్టర్లను విడుదల చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి దాదాపు 17 మెడికల్ కాలేజీలో 8500 కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన వైద్య కళాశాలలు ఈరోజు ప్రైవేటీకరణ చేయడం దారుణమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ధనాన్ని వారి ప్రచార ఆర్భాటాలకు వేలకోట్లు వృథా చేస్తుంది. అటువంటిది ఎంతో మంది



పేద విద్యార్థులుకి ఉపయోగపడే ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్మాణానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో, సంగమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రామదుర్గం క్రిష్టప్ప నారాయణ పురం సర్పంచ్ హనుమంతరెడ్డి ముద్దలాపురం సర్పంచ్ ధనుంజయ ఇప్పేరు సర్పంచ్ ఓబులేసు మండల సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్ వాలెంటీర్స్ విభాగం జిల్లా అధ్యక్షులు ధనుంజయ వైస్సార్ నాయకులు శంకర్ రెడ్డి బీసీ సెల్ జనరల్ సెక్రటరీ ఓబుళరెడ్డి సెల్ జనరల్ సెక్రటరీ గొర్ల సంగప్ప గండి సంగప్ప సీల్ అంజి సోషల్ మీడియా అశోక్ కుమార్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు పట్టణంలో అనుమతులు లేని ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేయాలని డిఆర్ఓ కి వినతి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్




**బద్వేల్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా బద్వేలు పట్టణంలో అనుమతులు లేని ప్రైవేటు హాస్పిటల్లను సీజ్ చేసి డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో డి ఆర్ ఓ గారికి అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కడప జిల్లా బద్వేలు పట్టణంలో 50 కి పైగా ప్రైవేట్ హాస్పిటల్లు నిర్వహిస్తున్నప్పటికీ జిల్లా వైద్యారోగ్యశాఖ నుంచి 9 ప్రైవేట్ ఆసుపత్రులు మరియు ఒక డయాగ్నస్టిక్ సెంటర్ కి మాత్రమే అనుమతులు ఉన్నాయని జిల్లా వైద్య శాఖ అధికారులు నివేదిక ఇచ్చారని ఆయన అన్నారు. మిగతా ప్రైవేటు హాస్పిటలతో పాటు కంటి ఆసుపత్రులు, డెంటల్ హాస్పిటల్లు, ఫిజియోథెరపీ, ఆర్ఎంపి క్లినిక్ లు నిర్వహిస్తూన్నప్పటికీ వైద్యాధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి హాస్పిటల్లో ల్యాబ్ లు నిర్వహిస్తున్నారని ల్యాబ్ టెస్టులకు సంబంధించి ఏ టెస్టుకు ఎంత డబ్బులు తీసుకుంటున్నారో నోటీస్ బోర్డులు పెట్టాల్సి ఉన్న ఏ ఒక్క హాస్పిటల్లో కూడా పెట్టడం లేదని టెస్టులకు ఇష్టానుసారంగా రోగుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని, అదేవిధంగా హాస్పిటల్లో ఓపి 200/- తీసుకుంటుఉండటంతో సాధారణ పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి రావాలంటేనే భయపడేలా ప్రైవేట్ హాస్పిటల్ల యాజమాన్యం మందుల పేరుతో, టెస్టుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. అనుమతులు లేని ప్రైవేటు హాస్పిటల్, కంటి ఆసుపత్రులు, డెంటల్ హాస్పిటల్లు, ఫిజియోథెరపీ, ఆర్ఎంపి సెంటర్లు, ల్యాబ్లు, జిల్లా వైద్యశాఖ అధికారులు విచారణ జరిపి సీజ్ చేసి డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బద్వేలు పట్టణ కార్యదర్శి గొల్లపల్లి భరత్ పాల్గొన్నారు.

# రాచమల్లు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో 5రోజు వినాయకనగర్ వద్ద మొదలైన రిలే నిరాహార దీక్ష




**నవంబర్ 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్సిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గూత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా ఇవాళ 5వ రోజు వై.యస్.ఆర్.సి.పి కి చెందిన దళిత నాయకులు గోస మనోహర్ ఆధ్వర్యంలో ఈరోజు దీక్ష ప్రారంభించడం జరిగినది. ఈ దీక్షికు సంఘీభావంగా మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి భీమునిపల్లి లక్ష్మీదేవి, కడప జిల్లా జడ్పీ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి జేస్తాది శారద రాజుపాలెం మండల అధ్యక్షురాలు సాత్రి సలోమి అలాగే వై.యస్.ఆర్.సి.పి కి చెందిన పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన సురేష్ బాబు



**నవంబర్ 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రాజుపాలెం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో గా సురేష్ బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో చెన్నూరు మండలం ఈఓపీఆర్డీ గా పనిచేస్తున్న ఈయన ప్రమోషన్ రావడంతో ఎంపీడీవో గా రాజుపాలెం మండలానికి బదిలీ అయ్యారు.అయితే ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రాజుపాలెం మండలానికి బదిలీ అయినప్పటికీ బద్వేలు తాలుక గోపవరం మండలంలో డిప్యూటైజేషన్ మీద పని చేస్తున్నానని, బద్వేలు తాలుక గోపవరం మండలంలో పనిచేయవలసిన రామనాథ రెడ్డి ప్రస్తుతం రాజుపాలెం మండలంలో డిప్యూటైజేషన్ పై పనిచేయడం జరుగుతుందని, ఏది ఏమైనా తాను ఉన్నాన్నాళ్ళు మండల అభివృద్ధికి పాటుపడుతానని ప్రస్తుత మూడో సురేష్ బాబు తెలిపారు.

# పామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అన్నదాన కార్యక్రమం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొలక బాల రామాంజనేయులు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమ పామిడి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఆదివారం మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొలక బాల రామాంజనేయులు ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామిడి తహసీల్దార్ సునీత, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై గర్భిణీ స్త్రీలకు భోజనాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మొలక బాల రామాంజనేయులు మాట్లాడుతూ, సమాజంలో సేవా కార్యక్రమాలు మానవత్వానికి ప్రతీక అని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించవచ్చని తెలిపారు. మాల మహానాడు ఎల్లప్పుడూ ప్రజల మధ్యకు వెళ్లి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని ఆయన పేర్కొన్నారు.తహసీల్దార్ సునీత మాట్లాడుతూ, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని ప్రశంసించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి గర్భిణీ స్త్రీలకు వైద్యపరమైన సూచనలు ఇవ్వడమేకాక, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఎం. రామాంజనేయులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది హెడ్ నర్స్ శివకుమారి, సుధారాణి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో, గుంతకల్ నియోజకవర్గంలో పామిడి మండలంలో వైఎస్ఆర్సిపి గుంతకల్ బాధ్యులు, మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి , వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి , వైఎస్ఆర్సిపి టౌన్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి ఆదేశాలతో పామిడి పట్టణంలో ఒక కోటి సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టామని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు మాట్లాడారు. ఈ సందర్భంగా పామిడి మండల కేంద్రంలో 18వ వార్డులోని నారాయణస్వామి వీధి, సుదర్శన్ టాకీస్ ఏరియా, పలు కాలనీలలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం రమేష్ తో కలిసి చేపట్టారు. ఈ ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ ఈ ఉద్యమం ద్వారా రాష్ట్ర ప్రజల నుండి సంతకాలు సేకరించి, ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలపై నిరసన తెలియజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ప్రచారంలో భాగంగా నియోజకవర్గ మరియు జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నివారించాలన్నారు. ప్రైవేటీకరణ వల్ల వైద్య, విద్యా రంగాలపై పడే ప్రతికూల ప్రభావాలను ప్రజలకు తెలియజేస్తున్నా మన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# ఈనెల 12వ తేదీన బద్వేల్ లో భారీ ర్యాలీ

**గోపవరం నవంబర్10( ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం నాడు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న జరగనున్న భారీ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బద్వేలు నియోజకవర్గ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధగారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈరోజు పోరుమామిళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్వహణను ప్రభుత్వమే చూసుకోవాలని, వాటిని ప్రైవేటీకరణ చేస్తే పేదలకు మెరుగైన వైద్యం దూరమవుతుందని పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గవ్యాప్తంగా చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా తమ మద్దతు తెలిపినట్లు తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారని, అందులో ఐదు కాలేజీలలో ఇప్పటికే తరగతులు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు తన బినామీలకు లాభాలను అందించేందుకు ఎకరానికి కేవలం రూ.100 చొప్పున టెండర్లు పిలిచి ఐదు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేశారని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే విమర్శించారు.




ఇటువంటి చర్యలతో రాష్ట్రంలోని పేదలకు వైద్యం, విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదలకు కార్పొరేట్ వైద్యం అందకుండా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రులకు చెల్లించాల్సిన బిల్లులను పెండింగ్‌లో ఉంచడంతో వైద్యులు కూడా ఆందోళనలకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.రాష్ట్రంలో మెడికల్ సీట్లు వద్దంటూ కేంద్రానికి లేఖ రాసిన చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో తీవ్ర ఆగ్రహం నెలకొన్నదని తెలిపారు. దీనిపై ప్రజల నుంచి కోటి సంతకాలను సేకరించి గవర్నర్‌కు అందజేస్తామని స్పష్టం చేశారు. ఈ అన్యాయ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ఈ నెల 12న బద్వేలు నియోజకవర్గంలో వేలాదిమంది పాల్గొనే భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం.

**తూరుపుపాలెంలో పోస్టర్ల ఆవిష్కరణ ౹ ప్రజా ఆరోగ్య వ్యవస్థను కాపాడుకుందాం అని పిలుపునిచ్చిన నాయకులు.**

**పోడూరు, నవంబర్ 9, ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన "కోటి సంతకాల ప్రజా ఉద్యమం"కు ఆచంట నియోజకవర్గంలో శుభారంభం అయింది. ఈ నేపథ్యంలో తూరుపుపాలెం వైయస్ఆర్సీపీ కార్యాలయంలో 'ప్రజా ఉద్యమం పోస్టర్లను మాజీ మంత్రి శ్రీ రంగనాథ రాజు ఆదేశాల మేరకు నియోజకవర్గ యువ నాయకుడు చెరుకువాడ నరసింహారాజు, నియోజకవర్గ పరిశీలకుడు ఖండవల్లి వాసు, నరసాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి ముదునూరి మురళీ కృష్ణం నరసింహారాజు మాట్లాడుతూ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు అక్టోబర్ 10 నుండి నవంబర్ 22 వరకు 60 వేల సంతకాల సేకరణ జరుపుతున్నామని తెలిపారు. నవంబర్ 12న నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు, వినతి పత్రాల సమర్పణ, ప్రజల్లో అవగాహన కల్పన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 23న నియోజకవర్గాల నుండి సంతక పత్రాలు జిల్లా కేంద్రాలకు, నవంబర్ 24న జిల్లా కేంద్రాల నుండి పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించి, అనంతరం గవర్నర్‌కు నివేదనగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు .మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని, ఫీజులు ఆకాశమంత పెరిగిపోతాయని హెచ్చరించారు. ప్రజలకు ఉచిత, నాణ్యమైన వైద్యం అందుబాటులో లేకుండా పోతుందని, ప్రజారోగ్య





వ్యవస్థ క్షీణిస్తుందని తెలిపారు. మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కాలేజీలు ప్రైవేటు సంస్థలకు అప్పగించకూడదని అన్నారు. ప్రజా నిధులతో నిర్మించిన భవనాలు, ఆసుపత్రులు ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగాలన్నారు. ప్రతి జిల్లాలో నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖండవల్లి వాసు,మండల పార్టీ కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, పిల్లి నాగన్న, నల్లిమెల్లి బాబిరెడ్డి,సుంకర సీతారాం, పెనుమస్త విశ్వనాథరాజు, కర్రి వేణు బాబు దాట్ల గోపాలకృష్ణరాజు, చంటి రాజు, సత్తి విష్ణుకుమార్ రెడ్డి, పోతుమూడి రామచంద్రరావు, కీర్తి తాతాజీ, , రావి రత్నకుమార్, గుబ్బల వీరబ్రహ్మం, దంపన బోయిన బాబురావు, చిటికెన బాబి, పులిదిండి వెంకటేశ్వరరావు, కుక్కల సూరిబాబు,బుడితి భీమారావు, , ముప్పిడి శ్యాంబాబు, పాలా వెంకట నరసయ్య, బోసుపాముల శ్రీను, బొక్క చిట్టిబాబు, , కుసుమే రాంబాబు, పురిల్ల శ్రీను, కేశవరపు గణపతి శ్రీను పలివెల శ్రీను,కాకిలేటి బాపిరాజు,కండవల్లి బాబురావు, సిర్రా సత్యనారాయణ,కుసుమే రాంబాబు, చిటికెన బాబి, కాసాని శ్రీనివాసరావు శీలం ఏడుకొండలు పితాని సత్యనారాయణ,కుక్కల సూరిబాబు, తమనంపూడి సూర్య, సత్తి విష్ణు కుమార్ రెడ్డి, అల్లం భాస్కర్ రెడ్డి, తవనంపూడి ఈశ్వర్ రెడ్డి, కొవ్వూరి చిన్నారెడ్డి, కర్రి వెంకటరెడ్డి, భూపతి రాజు శ్రీనివాస రాజు, దొంగ దుర్గాప్రసాద్ రెడ్డి, శివకుమార్, యాకోబు, కీర్తి తాతాజీ,కర్రి సురేష్ రెడ్డి,కలిదిండి దినేష్ రాజు,రావి రత్నకుమార్ ,మండ నారాయణరెడ్డి, గుడిమెట్ల ఎల్లారెడ్డి, వనగళ్ళ భీమారావు, మట్టా చంటి, నెక్కంటి రామ లింగేశ్వరరావు, కార్యం చినబాబు,ముత్యాల నాగేశ్వరరావు, అనగాల సత్యనారాయణ, కవులు సురేష్,ఎడ్ల రామకృష్ణ,నక్క మహేష్, దొంగ ఉపేంద్ర,బొరుసు రాంబాబు, కొల్లాబత్తుల మధు, తిక్కిరెడ్డి పవన్, నూలి పవన్ ఏడిద చక్రపాణి, కుడిపూడి సుబ్రహ్మణ్యం,శీలం ఏడుకొండలు, గుడికి భీమారావు, తరపట్ల మోహన్ రావు,దొంగ పెద్దిరాజు, అంబటి సుధాకర్, కందికట్ల వెంకట్రావు, పోతంశెట్టి మణీశ్వర్ రెడ్డి, సదమల్ల వెంకటేష్,గెద్దాడ ఏకలవ్య, జక్కం శెట్టి రఘునందన్, కొవ్వూరి వేణుమాధవరెడ్డి, గుడాల చంటి, కర్రి వెంకటరెడ్డి, కుక్కల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ విద్యార్థులతో సంతకాల సేకరణ

**రేపు నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని వంశీ యాదవ్ పిలుపు**

**గుంతకల్లు నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వై.వెంకట్రామి రెడ్డి సూచనలతో వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు చైతన్య పిలుపు మేరకు మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కసాపురం వంశీ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని శాస్త్రి జూనియర్ కాలేజీ విద్యార్థులతో సంతకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన గుంతకల్లు పట్టణంలో జరగబోయే ర్యాలీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వంశి యాదవ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వంశి యాదవ్ మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం విద్యార్థుల పక్షాన శాపంగా మారినటువంటి పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంది,కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థు ల సమస్యలను పట్టించుకోకుండా పేద మధ్యతరగతి విద్యార్థులను ఇబ్బందులు గురిచేస్తుంది.మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీ లను తీసుకుని వచ్చి రాష్ట్రంలో ఉన్నటువంటి పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా మెడికల్ సీట్లు కేటా యించే విధంగా ప్రోత్సహిస్తూ ఉంటే ఈ కూటమి ప్రభుత్వం మరియు తెలుగుదేశం ప్రభుత్వం మాత్రం పేద మధ్య తరగ తి విద్యార్థులకు ఉచిత మెడికల్ విద్యను దూరం చేసే విధం గా చర్యలు తీసుకుంటుంది. అదేవిధంగా ఈనెల 12వ తారీకున బుధవారం విద్యార్థు లతో రాష్ట్రవ్యాప్తంగా కూడా మెడికల్ కాలేజీల ప్రైవేటి కారణను వ్యతిరేకంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థిని మరియు విద్యార్థు లు పాల్గొని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ ఈ కూటమి ప్రభుత్వానికి వినపడేలా విద్యార్థులు కదలి రావాలని పిలుపునిస్తున్నాం వెంటనే ఈ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను నిలిపివేయక పోతే రాబోవు రోజుల్లో కూడా దప దపలుగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు కూడా చేస్తామని తెలియజే శారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నాయకులు గణేష్,మధు, అజయ్,శివ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో నూతన వీధిలైట్ల ఏర్పాటు



**నవంబర్ 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు రేకలకుంట పంచాయతీ లోని గ్రామాల్లో టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో, టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ మాలేపాటి సుబ్బారావు మరియు,టీడీపీ మండల యువనాయకులు కానాల మల్లికార్జున రెడ్డి ఆద్వర్యంలో గ్రామాలలో అభివృద్ధి పనుల్లో భాగంగా ఈరోజు వీధిలైట్ల నిర్మాణ పనులు వేగవంతం గా జరుగుతున్నాయి ఈ పనులను పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షిస్తున్నారు, శీతకాలం వస్తుండటంతో మంచు ఎక్కువగా ఉండటం వల్ల గ్రామాలలో వెలుతురు లేక ప్రజలు ఇబ్బందులు పడకూడదని ఎమ్మెల్యే ఆదేశాలతో ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి ఆధ్వర్యంలో 12న భారీ నిరసన ర్యాలీ



**నవంబర్ 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** 12వ తేదీ అనగా బుధవారం ఉదయం 9 గంటలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న వైద్య కళాశాలల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న ప్రజా ఉద్యమానికి మద్దతుగా పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి నాయకత్వం లో స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నియోజకవర్గ స్థాయి భారీ నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. ఉచిత వైద్యం , ఉచిత విద్య . మన హక్కు" అని ఉద్యమించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ మదన్ మోహన్ రెడ్డి, ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, అలాగే యువ నాయకులు దుష్యంత్ రెడ్డి పాల్గొనడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మనవి. ర్యాలీ అనంతరం స్థానిక పాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

## పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన రాహుల్ సామాజిక సేవా సంస్థ అద్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు.

**19 సంవత్సరాలుగా పేదలకు సేవలందిస్తున్న జోగాడ.**



**పోడూరు,నవంబర్ 10,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు రాహుల్ సామాజిక సేవా సంస్థ 19 వ వార్షికోత్సవం పురస్కరించు కుని శీతాకాలంలో చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం ఆర్యపేట లో గల పేదలకు రాహుల్ సామాజిక సేవా సంస్థ అద్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు సోమవారం దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యపేట గ్రామ సర్పంచ్ మేడిది జ్ఞాన మణి,ఆర్యపేట జడ్పీటీసీ మానుకొండ సోమరాజు, వైసిపి యలమంచిలి మండలం ఉపాధ్యక్షులు దొంగ విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉమామహేశ్వరరావు వారి చేతులు మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 సంవత్సరాలుగా పేదలకు సేవలందిస్తున్న జోగాడ ఉమామహేశ్వరరావును అభినందించారు.

## అందరికీ నమస్కారం,



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతపురంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి అన్న గారిని కలిసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి,అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి పామిడి సూరి. వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, పామిడి టౌన్ వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు తుల్లా భాయ్, పామిడి పట్టణ విద్యార్థి అధ్యక్షులు జిలాన్, వంకరాజుకల్లువ బోయసూరి, జాకీర్ కరీముల్లా వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బుగ్గ సంగాల గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం




**గుంతకల్లు నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** స్థానిక శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుగ్గ సంగాల గ్రామంలో పాఠశాల ఆవరణం లో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభించారు. ప్రారంభానికి ముందుగా కళాశాల నుంచి ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.అనంతరం బుగ్గ సంగాల గ్రామంలో గ్రామ సర్పంచ్ యోగానంద రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారు లు శివయ్య, నాగార్జున అధ్యాపకులు భారతి ఈ కార్యక్రమంలో పాల్గొని స్పెషల్ క్యాంపును ప్రారంభించారు. వారం వారం రోజులు పాటు ఈ స్పెషల్ క్యాంపు కార్యక్రమం నిర్వహించ బడుతుందని వారు తెలిపారు. తరువాత ఎన్.ఎస్. ఎస్ వాలంటీర్లు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణ లోని పరిసరాలను పరిశుభ్రం చేశారు.

# శ్రీ ఉమా వైద్యనాధేశ్వర స్వామి ఆలయం వద్ద మహా అన్న సమారాధన

శ్రీ శత చండీ రుద్రయాగ కమిటీ గ్రామ పెద్దలు మరియు గ్రామస్తుల సహాయ సహకారాలతో...

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా వైద్యనాధేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీ శత చండీ రుద్రయాగ కమిటీ, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తుల సహాయ సహకారాలతో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పారిస్థాయిలో మహా అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు బాదంపూడి నారాయణమూర్తి శర్మ వైద్యనాథ శర్మ సూరిబాబు శర్మలు స్వామివారికి పంచామృత అభిషేకము కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం,వేలంక, గెద్దనాపల్లి, పెద్దనాపల్లి, సింహాద్రిపురం తదితర గ్రామాల నుండి భారీ స్థాయిలో తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం సుమారు వారం రోజులుగా కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విందు భోజనాన్ని తలపించే విధంగా పసందైన పిండివంటలతో భోజనాలు ఏర్పాటు చేశారు. స్వాములకు, మహిళలకు అసౌకర్యం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఎస్ రామకుమార్ కార్తీక వన సమారాధన ప్రాముఖ్యతను భక్తులకు వివరించి, గత 12 సంవత్సరాలుగా అన్న సమారాధన ఎంతో ఘనంగా కొనసాగిస్తున్న కమిటీ





వారిని ప్రశంసించారు. మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు మాట్లాడుతూ మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సహాయ సహకారాలతో 12 సంవత్సరాల క్రితం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అదే ఉత్సాహంతో భవిష్యత్తు లో కూడా ఈ వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని దీనికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రత్యేక సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు, జనసేన జగ్గంపేట ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, యువ



నాయకులు తోట తరుణ్, శరకణం వీరభద్రరావు,కాళ్ళ సత్యనారాయణ, పెంటకోట మూర్తి పెంటకోట శ్రీరామ్, తూము కుమార్ ,బుద్ధ సాయిబాబు, వేగి రామకృష్ణ,పాముల వీర బాబు, శరకణం తాతాజీ, కిట్ట బాబు, దాడి పెద్ద బుజ్జి, తూము కుమార్, గూనూరి సందీప్, గౌతు జగన్నాథరావు, గౌతు చిన్న, కోడేల నల్లబ్బాయి, కపిలవాయి సూరిబాబు, మల్ల నాగబాబు,ఎల్లపు నానాజీ, విష్ణు, నైదాన రఘు,పెంటకోట సత్తిబాబు, అతికంశెట్టి సత్తిబాబు, సంఘన వెంకటేశ్వరరావు దిడ్డి బ్రహ్మాజీ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరవరం గ్రామంలో నందీశ్వరుడు విగ్రహం ఆవిష్కరించిన తుమ్మలపల్లి రమేష్





**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట నియోజకవర్గ కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్మించిన నందీశ్వరుడు విగ్రహం ఆవిష్కరణ అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యాయ్యి నందీశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మరో విశిష్ట అతిధిగా కాకినాడ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. అనంతరం జరిగిన అన్నసంతర్పణ లో పాల్గొని తుమ్మలపల్లి రమేష్ పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ తోట గాంధీ,ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు వీరవరం జనసేన నాయకులు మాదారపు వీరబాబు, జేజేలు గురువు గారు,మాదారపు సుబ్బారావు, మెడిబోయిన శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడుగు జయబాబు, మాదారపు గౌరీ శంకర్, పవర్ గణేష్,పులి వెంకట రంగారావ్, సుంకర రాజా, కూనపురెడ్డి గొల్లబాబు,గంధం ప్రభాకర్, ఎల్లపు దొరబాబు, చిక్కాల భగవాన్, దేగల విజయ్ కుమార్, మండపాక శివ,గోన శివ,అడబాల వీరబాబు, గోకేడ ప్రసాద్, మలేపల్లి రాజు, వంశి తదితరులు పాల్గొన్నారు

# దిగువ అహోబిలంలో ఘనంగా వన భోజన మహోత్సవం

**ఆళ్లగడ్డ నవంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలం లోని అల్వార్ కోనేరు సమీపంలోని లక్ష్మీ వనంలో 3 వ కార్తీక సోమవారం సందర్భంగా వనభోజన మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీ ప్రహ్లాద వరదస్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కు గ్రామోత్సవం, అభిషేకం పూజలు నిర్వహించి, శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలను భక్తులకు వితరణ చేయడం దేవస్థానం ప్రధానార్చకులు కిడాంబి వేణుగోపాల్ స్వామి తెలిపారు. ప్రస్తుత కార్తీక మాసంలో విష్ణు, శైవ క్షేత్రాల్లో శ్రీ స్వామి వారు వన భోజనానికి వెళ్ళడం జరుగుతుందన్నారు .2007 వ సంవత్సరం నుండి శ్రీ స్వామివారికి లక్ష్మీ వనంలో వనభోజన ఉత్సవంను ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు వేణుగోపాల్ స్వామి తెలిపారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా ఉత్సవం అత్యంత అద్భుతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఇందుకు సహకరించిన దాతలకు వేణుగోపాల్ స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల కోసం పీఠాధిపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ స్వాతి హాస్పిటల్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పేద భక్తులు రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన అర్చకులు వేణుగోపాలస్వామి తెలిపారు. స్వాతి హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. అహోబిలం క్షేత్రంలో సోమవారం నిర్వహించిన వనభోజన కార్యక్రమంలో



భక్తుల కోసం స్వాతి హాస్పిటల్ సౌజన్యంతో ప్రత్యేక మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఆళ్లగడ్డకు చెందిన వెంకటసుబ్బారెడ్డి హాస్పిటల్ ఎం.డి. డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ శివమ్మ హాజరై ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పేదలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సాయి తేజస్విని , ఫార్మాసిస్టు మధుసూదన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల

**నవంబర్ 10 నెల్లూరుజిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** పలు సమస్యల పరిష్కారం కోసం.. జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరిం చలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

**ట్రాన్స్‌జెండర్లకు ధ్రువీకరణ పత్రాలు, గుర్తింపుకార్డులు పంపిణీ**

జిల్లా దివ్యాంగులు, వృద్ధులు, హిజ్రాల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సుమారు 30మంది



ట్రాన్స్‌జెండర్లకు కలెక్టర్ హిమాన్ను శుక్ల ధ్రువీకరణ పత్రాలను, గుర్తింపుకార్డులను పంపిణీచేశారు. 2019 హిజ్రాల చట్టం ప్రకారం హిజ్రాలకు సమాజంలో గౌరవం కల్పించాలనే లక్ష్యంతో అధికారిక గుర్తింపు పత్రాలు, ఐడెంటిటి కార్డులను నేషనల్ పోర్టల్ ఫర్ ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మహ్మద్ అయూబ్ చెప్పారు. ఈ సర్టిఫికెట్ల ద్వారా వికలాంగుల తరహాలో హిజ్రాలకు కూడా రూ.6వేలు పింఛన్‌ను రాష్ట్రప్రభుత్వం మంజూరు చేస్తుందని చెప్పారు. అలాగే నకిలీ హిజ్రాలను గుర్తించవచ్చన్నారు. దేశంలో ఎక్కడైనా ఈ గుర్తింపుకార్డు ఉపయోగ పడుతుం దన్నారు.

**దివ్యాంగుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్**

జిల్లా కలెక్టరు కార్యాలయానికి సమస్యలు చెప్పుకునేందుకు విచ్చేసిన పలువురు దివ్యాంగుల వద్దకే కలెక్టర్ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వికలాంగుల సంక్షేమ సంఘం పేరుతో జిల్లాకు సంబంధం లేని ఒక వ్యక్తి విభిన్న ప్రతిభావంతుల శాఖ అధికారులను పలురకాలుగా వేధిస్తున్నారని, వికలాంగులను చిన్నచూపు చూస్తున్నారని దివ్యాంగులు కలెక్టరుకు విన్నవించారు. స్పందించిన కలెక్టరు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** నీతికి నిజాయితీకి మారుపేరు అయినటువంటి మన గార్లదిన్నె సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ గౌస్ సార్ కి జన్మదిన శుభాకాంక్షలు అలాగే ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఉన్నత పదవులు అధిరోహించవలసినదిగా మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాం ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు

## బిగ్ బ్రేకింగ్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది... ఈనెల 15వ తేదీన నూతన అక్రిడేషన్ కు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సమాచారం... కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి తర్వాత అధికారికంగా నూతన అక్రిడేషన్లకు సంబంధించిన నోటిఫికేషన్ రావడం పట్ల జర్నలిస్టులు హర్షం వ్యక్తం.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు..




**ప్రజా జ్యోతి రిపోర్టర్ పామిడి..**పామిడి మండల పరిధిలోని కృష్ణవేణి స్కూలు విద్యార్థులు టి. సత్య బ్రూస్లీ, తిరుపతి. అభిరామ్,హెచ్.నవనీత్, నేనావత్ కీర్తి వన్నె శ్రీ,ఎన్. జతిన్ రెడ్డి, ఎస్కె.షాకీర్, టి. సత్య గౌరవ్ లీ, వై. గోకుల్ కృష్ణ, బనావత్ ఉమామహేశ్వరి, బి.భవిష్య రెడ్డి, పి.అస్పియా ఐమాన్, వై. చరణ్ తేజ్ జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 14 నుంచి 16 వరకు కాకినాడలో జరగనున్న 39వ సబ్- జూనియర్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో ఈ చిన్నారులు పాల్గొంటారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన చిన్నారులను పాఠశాల కరస్పాండెంట్ ఆర్.అనురాధ రెడ్డి, ఇన్చార్జ్ కే.శశికళ, పిఈటి.వెంకటరమణ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ది గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకును ప్రారంభించిన ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మరియు ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి మరియు మాజీ ఎమ్మెల్యే కొట్రికే మధుసూదన్ గుప్తా మరియు మాజి ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ తో కలిసి గుంతకల్లు పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డు కాసం ఫ్యాషన్ పక్కన గుత్తి టౌన్ బ్యాంక్ చైర్మన్ అబ్దుల్ జిలాన్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ది గుత్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఐదవ బ్రాంచ్ ను ప్రారంభించడం జరిగింది.ఈసందర్బంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఎంతో చరిత్ర కలిగిన ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఐదవ బ్రాంచ్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు గుత్తి టౌన్ బ్యాంక్ నందు వివిధ రూపాలలో తక్కువ వడ్డీతో రుణాలు ఇక్కడ లభిస్తాయని కాబట్టి ప్రజలం దరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న ఎస్ డి పి ఐ నాయకులు



**ఆళ్లగడ్డ నవంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ లో రెండవ అధికార భాష అయిన ఉర్దూను ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయాలని సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆళ్లగడ్డ అసెంబ్లీ నాయకులు సోమవారం నాడు ఆళ్లగడ్డ ఎం ఆర్ ఓ కు వినతి పత్రం అందజేశారు .తెలుగు మరియు ఆంగ్ల భాషలతో పాటు ఉర్దూ భాషను కూడా ప్రభుత్వ లోగోలు, బోర్డులు, పేరు ఫలకాలు మరియు పత్రవ్యవహారాల్లో తప్పనిసరిగా వినియోగిం చాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎస్ డి పి ఐ ఆళ్లగడ్డ అసెంబ్లీ అధ్యక్షులు ముక్తర్ మాట్లాడుతూ ఉర్దూ భాషను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండవ అధికార భాషగా గుర్తించినప్పటికీ, చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో అది అమలులో లేకపోవడం విచారకరం. ఇది రాజ్యాంగం కల్పించిన భాషా సమానత్వ సూత్రాలకు విరుద్ధం. రాష్ట్రంలోని లక్షలాది ఉర్దూ భాషాభిమానుల భావాలను గౌరవిస్తూ, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రెసిడెంట్ ముక్తేర్ జనరల్ సెక్రటరీ ఫక్రుద్దీన్ సెక్రటరీ యూసఫ్ పాల్గొన్నారు.

## నందవరం లో ఉన్న రెయిన్బో పాఠశాలను సీజ్ చేయాలి

**కర్నూల్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థి సంఘ నాయకులు**



**నందవరం నవంబర్ 10(ప్రజా జ్యోతి):** మండలం లో ఉన్న రెయిన్బో పాఠశాల ను సిజ్ చేయాలి అని ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది , ఆర్ యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ లు జిల్లా కలెక్టర్ సిరి గారికి వినతిపత్రం ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం మండలంలో ఉన్నటువంటి రైన్బో పాఠశాలకు ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు లేవని, ముఖ్యంగా పాఠశాల మీద నుండి విద్యుత్ తీగల వెళ్లడం జరిగింది పాఠశాల రేకుల షెడ్లు లో నడపడం వలనా ఆ రేకుల షెడ్లకు విద్యుత్ తీగల కేవలం రెండు అడుగు దూరం మాత్రం ఉందని వర్షాలు గాని ఈదురు గాలులు వస్తే ఆ విద్యుత్ తీగలు రేకుల షెడ్లు తాకే అవకాశం ఉందని దాని వల్ల పెద్ద ఎత్తున ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలో విద్యార్థులను ఇరుకు గదులలో రేకులు షెడ్లు కింద కూర్చోబెట్టడం జరుగుతుంది అని అదేవిదంగా పాఠశాలలో 400 మంది విద్యార్థుల కోసం కేవలం నాలుగు మరుగుదొడ్లు మాత్రం ఉన్నాయని. పాఠశాలలో బస్సులకి ఫిట్నెస్ లేవని అలాగే ఆటోలో వ్యాన్లులో విద్యార్థుల ను తరలిస్తారని అదేవిధంగా సరైన వసతులు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులు నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది.ఈ విషయంపై గతంలో విద్యాధికారులకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు అన్నారు. అనంతరం కలెక్టర్ గారు దానికి సానుకూలంగా స్పందించి డీఈవో గారికి మరియు విద్యుత్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించే గొప్ప కార్యక్రమం "చంద్రన్న విద్యుత్ వెలుగులు"

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**
**నెల్లూరు రూరల్‌లో అట్టహాసంగా చంద్రన్న విద్యుత్ వెలుగులు కార్యక్రమం ప్రారంభోత్సవం**
**నెల్లూరురూరల్‌లో మొత్తం 26 ప్రాంతాలలో 3 ఫేజ్ కరెంటు పనులు... 17 ప్రాంతాలలో పనులు పూర్తి**
**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**



**నెల్లూరు, నవంబర్ 10 నెల్లూరుజిల్లా ప్రతినిధి(ప్రజాజ్యోతి)**గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల కరెంటు కష్టాలకు చెక్ పెడుతూ, ఎటువంటి అంతరాయం లేకుండా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించడమే చంద్రన్న వెలుగుల కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు సోమవారం ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 1వ డివిజన్ కోడూరుపాడు ఎస్.టి. కాలనీలో ఘనంగా నిర్వహించిన చంద్రన్న విద్యుత్‌వెలుగుల కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక రైతు మట్టెపు రమణయ్య యాదవ్ చేత విద్యుత్ వెలుగుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ విద్యుత్ అభివృద్ధి పనులతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3-ఫేజ్ కరెంటు, 24 గంటల కరెంటు కోసం 9,139 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం కరెంటు అభివృద్ధి పనులు శరవేగంగా చేపడుతున్నట్లు చెప్పారు. ఒక్క నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నాణ్యమైన కరెంటు కోసం ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తుందని, దీంతో 80 వేల మంది ప్రజలకు కరెంటు కష్టాలు పూర్తిగా తీరనున్నట్లు చెప్పారు. అలాగే 6,122 రైతు కుటుంబాలకు, 2,288 మంది చిన్న వ్యాపారస్థులకు, 225 చిన్న పరిశ్రమలకు కూడా మేలు జరగబోతున్నదన్నారు. అలాగే భగత్ సింగ్ కాలనీ తరహాలో కోడూరుపాడు ఎస్.టి. కాలనీలో గిరిజనుల పట్టాల కోసం స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి కృషి చేస్తానని చెప్పారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలతో సంబంధం లేకుండా అభివృద్ధి కార్యక్రమాల సాధనకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు చెప్పారు. రూరల్‌లో మొత్తం 26 ప్రాంతాలలో 3 ఫేజ్ కరెంటు పనులు జరిగాయని, వాటిలో 17 ప్రాంతాలలో పనులు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయని చెప్పారు. రూరల్‌లోని 17 ప్రాంతాలలో ఒకే సమయానికి ఎక్కడికక్కడ స్థానిక రైతుల చేత కూటమి స్థానిక నాయకులు ప్రారంభించినట్లు చెప్పారు. మిగిలిన 9 ప్రాంతాలలో పనులు పూర్తయి, ఛార్జింగ్ దశలో ఉన్నాయి. వాటిని కూడా త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ ఈ రాఘవేంద్రన్ కార్పొరేటర్ జానా నాగరాజు, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, స్థానిక ప్రజాప్రతినిధులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమ ర్యాలీ పోస్టర్లు విడుదల చేసిన వైసీపీ నాయకులు

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల కేంద్రం లో తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి స్వగృహమునందు ప్రజా ఉద్యమ కార్యక్రమానికి మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుంది. ఇందులో భాగంగా 12న పత్తికొండలో వైయస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం పేరుతో నిరసన ర్యాలీలు నిర్వహించనున్నట్టు పార్టీ నాయకులు వెల్లడించారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకు సంబంధించి రైతుసంఘం విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి స్వగృహమునందు "వైయస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం" పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ మాట్లాడుతూ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేదాకా వైయస్ఆర్‌సీపీ పోరాడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరియు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావించిన నాటి సీఎం వైయస్ జగన్, రాష్ట్ర వ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టడమే కాకుండా వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి 7 కాలేజీలను పూర్తి చేశారు. మిగిలిన కాలేజీల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ మెడికల్ కాలేజీలు, ఆస్పత్రుల నిర్మాణాలకు నిధుల కొరత లేకుండా సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ తో టైఅప్ చేయడం జరిగింది. కానీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ కాలేజీ నిర్మాణాలను పూర్తిచేయకపోగా సేఫ్ క్లోజర్ పేరుతో పూర్తిగా పక్కన పెట్టేశారు. అంతేకాకుండా 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలని నిర్ణయించి డాక్టర్లు కావాలని కలలు కనే పేద విద్యార్థుల ఆశలకు చంద్రబాబు గండి కొట్టారు. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఈ కార్యక్రమంలో భాగంగా



ఈనెల 12న పత్తికొండలో ర్యాలీలకు వైయస్ఆర్‌సీపీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జిట్ట నగేష్,రైతుసంఘం విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి, వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు అట్ల గోపాల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా సేవాదళ్ మాజీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు రాతన మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రాజు, మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, మామలకుంట సత్యప్ప, గిరి గట్ల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పురుషోత్తం, శేఖర్, మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు,

# పరిరక్షణపై భక్తులకు అవగాహన కార్యక్రమం.

**పోడూరు, నవంబర్ 10,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**ఏఎస్ ఎన్ఎం ప్రభుత్వ అటానమస్ కళాశాల నందు వృక్షశాస్త్ర విభాగం మరియు ఎకో క్లబ్ ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన కార్యక్రమంలో భాగంగా సోమవారం కళాశాల ఎకో క్లబ్, ఎన్ ఎస్ ఎస్ మరియు ఎన్ సి సి విద్యార్థులు పంచారామ క్షేత్రమైన పాలకొల్లు కీరారామ లింగేశ్వర స్వామి దేవాలయంలో పర్యావరణ పరిరక్షణపై భక్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రజనీ కుమార్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. అనంతరం కళాశాలలో గణితం, స్టాటిస్టిక్స్, కంప్యూటర్, జూలాజి మరియు బోటనీ విద్యార్థులు వారి ఇంటి దగ్గర, పరిసర ప్రాంతాల్లో లభించే వివిధ మొక్కల అంట్లను సేకరించి కళాశాలలో నాటారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్






డాక్టర్ టి రాజరాజేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై కార్తీకమాసం విశిష్టతను వివరించి, ప్రకృతితో మమేకమైన కార్తీక సమారాధనలో పాల్గొనడం ద్వారా ఆరోగ్య సమతుల్యత కలుగుతుందని తద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతుందన్నారు . ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.క్రిష్ణ, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ భద్రాచలం, వృక్షశాస్త్ర అధ్యాపకులు పి శ్రీనివాసరావు, వి శిరీష , గణిత శాస్త్రఅధ్యాపకులు కె. కృష్ణ, స్టాటిస్టిక్స్ అధ్యాపకులు శ్రీదేవి, కంప్యూటర్ అధ్యాపకులు వేణుమాధురి, రోహిత్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం వేడుకలు.

**పోడూరు, నవంబర్ 10,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల నందు నవంబర్ 10న అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి మాట్లాడుతూ అకౌంటింగ్ వృత్తి ప్రాముఖ్యతను వివరించి, అకౌంటెంట్‌లు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా ఉన్నారన్నారు. వ్యాపార సంస్థలు, ప్రభుత్వ విభాగాలు, బ్యాంకులు మరియు కార్పొరేట్ రంగం సమర్థవంతంగా నడవడానికి అకౌంటింగ్ జ్ఞానం ఎంతో అవసరమని పేర్కొన్నారు .వాణిజ్య విభాగం ఇంచార్జ్ టి కృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు అకౌంటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, ఆధునిక సాంకేతికతలతో కూడిన అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ వినియోగంలో ప్రావీణ్యం సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ కె భద్రాచలం, తెలుగు అధ్యాపకులు డాక్టర్ బూసి.వెంకటస్వామి, కంప్యూటర్ అప్లికేషన్స్ అధ్యాపకులు సిహెచ్ రవికుమార్, వాణిజ్య విభాగ అధ్యాపకులు డి.మన్మథరావు, పి.దుర్గేశ్వరి, బి ఆశాజ్యోతి, కె.స్వర్ణ లత, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## క్రీడా పోటీలలో రెండవ స్థానం సాధించిన ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



**గుంతకల్లు నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అంతర కళాశాల పురుషులు క్రీడా పోటీలు గ్రూప్- సి ఈనెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు శ్రీ శంకరానంద డిగ్రీ కాలేజీలో గుంతకల్లు క్రీడా పోటీలు నిర్వహించారు.అందులో భాగంగా ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెపక్ తక్రా టీం రెండవ స్థానం విద్యార్థులు 1.తనేంద్ర 2.గంగాధర్ 3.పవన్ కుమార్4.గోవర్ధన్ నాయక్ రావడం జరిగింది. ప్రిన్సిపాల్ మరియు ఫిజికల్ డైరెక్టర్ జి సురేష్ అధ్యాపకులు అధ్యాపక నేత బృందం అభినందించారు.

## ప్రతాప్ రంగయ్య శెట్టి నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ.



**ఎమ్మిగనూరు నవంబర్ 10(ప్రజా జ్యోతి):** పట్టణంలో ప్రతాప్ రంగయ్య శెట్టి నూతన గృహప్రవేశ మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా రంగయ్య శెట్టి గారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు వారు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లయ్య , టౌన్ బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరో తుఫాను.. మళ్లీ ఏపీలో వర్షాలు



**దుత్తలూరు నవంబర్ 10(ప్రజాజ్యోతి ప్రతినిధి) డి. ప్రసాద్** మొంథా తుఫాను విధ్వంసం నుంచి కోలుకోక ముందే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరో ముంపు ముప్పు వెంటాడుతుంది ఈ నెల 19/20వ తేదీన బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఇస్రో వాతావరణం శాఖ నిపుణులు వెల్లడించారు. ఇది తుఫానుగా బలపడి ఈ నెల 25 నాటికి తీరం దాటవచ్చని దీని ప్రభావంతో కోస్తా జిల్లాలపై భారీ వర్షా ప్రభావం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.అలాగే మరో నాలుగు రోజుల్లో శ్రీలంక సమీపంలో అల్పపీడనం ఏర్పడుతుందని దీని ప్రభావంతో ఏపీ రాష్ట్రంలో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలియజేశారు ...

## నెల్లూరు లో మాజీ మంత్రి వర్యులు,



**నవంబర్ 10 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాని గోవర్ధన్ రెడ్డి గారిని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నేత కొణిదల సుధీర్ కుమార్ కలసి కాకాని గోవర్ధన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో పది కాలాలపాటు ప్రజా సేవలలో ఉత్సాహంగా పాల్గొనేలా దేవ దేవుని ఆశీస్సులు ఆయనకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షేక్ షబ్బీర్, షేక్ సుభాని,షేక్ రియాజ్ మరియు వైయస్సార్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

## ఉల్లెడ శ్రీఉమామహేశ్వర స్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు



**రుద్రవరం నవంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్** నల్లమల అటవీ ప్రాంతంలో స్వయంభుగా వెలసిన ఉల్లెడ ఉమామహేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక మాసం 3వ సోమవారం సందర్భంగా స్వామివారిని దర్శించు కోవడానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భోళా శంకరుడికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం లో ఆ మహాదేవునికి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తూ ఉంటారు. కార్తీక మాసం ఎంతో పవిత్రమైనది, విశిష్టమైనది అని పురాణాలు చెబుతున్నాయి. ఈ మాసంలో ఉల్లెడ క్షేత్రంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి దీపాలు వెలిగించి నీటిలో వదులుతూ ఉంటారు. అనంతరం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ హరహర మహాదేవ శంభో శంకర అంటూ శివనామస్మరణలతో ఉల్లెడ క్షేత్రం మొత్తం మార్మోగుతుంది ఈ కార్తీకమాసం 3వ సోమవారం సందర్భంగా వివిధ జిల్లాల నుండి నల్లమల్ల అటవీ ప్రాంతంలో వెలసిన ఉల్లెడ క్షేత్రంలో భక్తులతో కిటకిటలాడుతుంది. వచ్చినటువంటి భక్తులకు అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమాలు కాశి నాయన భక్తులు రామచంద్రారెడ్డి నాయనా, మిట్టపల్లె నాగేశ్వరరావు, సిరివెళ్ల ఆంజనేయులు ఏర్పాటు చేశారు.

# కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జిలచే ముమ్మరంగా కోటి సంతకాల సేకరణ

**నవంబర్ 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం వెల్లటూరు లో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి రాష్ట్ర ఎస్ ఇ సి సభ్యులు సాయినాథ్ శర్మ, ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా వైయస్సార్ సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కోటి సంతకాల సేకరణ లో సంతకాలు సేకరించిన జిల్లా అధ్యక్షులు. ఈ కార్యక్రమంలో పాల్గొన పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు. అనంతరం జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ప్రజలను ఉద్దేశించిమాట్లాడుతూ..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలం కావస్తున్న ఒక్క పథకం అమలులో లేదు.అనేక హామీలతో రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేశారు చంద్రబాబు. జగన్మోహన్ రెడ్డి తెచ్చిన మెడికల్ కాలేజీలను కమిషన్ల కోసం ప్రైవేటుపరం చేయాలనుకోవడం ఎంతవరకు సబబు. ప్రైవేటు పరం చేయడం వల్ల రాష్ట్ర ప్రజలకు వైద్య విద్య వైద్యం దూరమవుతుంది. ప్రైవేట్ పరం చేస్తే కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మెడికల్ సీట్లు తెచ్చుకునే పరిస్థితి లేదు. వైద్యం కూడా సామాన్య ప్రజలకు దూరమవుతుంది. వీటి అన్నిటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర



ప్రజలకు వైద్య విద్య, వైద్యం అందుబాటులో ఉండాలని తలచిన వైయస్ జగన్. కమీషన్ల కోసమే చంద్రబాబుకు అతి తక్కువ ధరలకు ప్రైవేటు పరం చేసి కోట్లు దండుకుంటున్నారు. చంద్రబాబు చేసే దౌర్భాగ్యపు పనులను రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకుంటే రాష్ట్రాన్ని అమ్మేస్తాడు.రాష్ట్ర ప్రజలు కోటి సంతకాలతో వ్యతిరేకించాలి అంతటితో ఆగకపోతే మరిన్ని ఉద్యమాలు చేసైనా వైద్య కళాశాలలను నిలబెట్టుకోవాలి. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడిపేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి తెలియజేశారు.

## రుద్రవరంలో అటవీ అమరవీరుల దినోత్సవం.



**రుద్రవరం నవంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్** అటవీ అధికారుల సేవలకు నివాళి.రుద్రవరం అటవీ కార్యాలయము ఆవరణలో రాష్ట్ర అమరవీరుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రేంజ్ సిబ్బంది అటవీ అమరవీరుల సేవలను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు అమరవీరుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో అటవీ శాఖ సిబ్బంది నిరంతరం అహర్నిశలు శ్రమిస్తున్నారు. అటవీ సంపదను కాపాడే క్రమంలో స్మగ్లర్ల దాడులకు, వన్యప్రాణుల బారిన పడి అనేకమంది అటవీ సిబ్బంది తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి త్యాగాలు వెలకట్టలేనివి, చిరస్మరణీయమైనవి. వారి స్ఫూర్తితో అటవీ సంరక్షణకు మరింత నిబద్ధతతో పనిచేయాలి” అని పేర్కొన్నారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో అటవీ సిబ్బంది నిబద్ధత అభినందనీయమని, వారి స్ఫూర్తితోనే అటవీ సంపదను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు ఎన్. శ్రీనివాసుల రెడ్డి, ఎస్. మక్తర్ బాషా, పి. మాభుఖాన్, టి. రామకృష్ణ మరియు ఎఫ్‌బిఓ లు వి. జేమ్స్ పాల్, ఇ. సురేంద్ర గౌడ్, ఓ. నరసింహారెడ్డి, జె. సుభాష్, వి. నాగహుస్సేనయ్య తదితరులు పాల్గొని అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

## శాస్త్రీయ తేనేటీగల పెంపకం పై శిక్షణ విజయవంతం కే రాఘవేంద్ర చౌదరి



**ఏమ్మిగనూరు నవంబర్ 10(ప్రజా జ్యోతి ):** బనవాసి, కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి ఆధ్వర్యంలో నిర్వహించిన 7 రోజుల శాస్త్రీయ తేనేటీగల పెంపకం శిక్షణా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి అన్నారు. శిక్షార్థులకు తేనేటీగల పెంపకంలోని శాస్త్రీయ పద్ధతులు, తేనె ఉత్పత్తి, రాణి తేనేటీగ సంరక్షణ, పీడకులు మరియు వ్యాధుల నియంత్రణ వంటి అంశాలపై ప్రాయోగిక శిక్షణ ఇవ్వబడింది.ఈ ముగింపు సమావేశానికి నంద్యాల శాస్త్రవేత్తలు డా. ఎం. వెంకటరామణమ్మ, డా. ఎం. నజీరుద్దీన్ ప్రధాన అతిథులుగా హాజరై తేనేటీగల పెంపకం రైతుల ఆదాయవృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందని వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ తేనేటీగల పెంపకం వ్యవసాయానికి అనుబంధంగా రైతులకు అదనపు ఆదాయం అందించే వ్యాపారంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. శిక్షణ పొందిన రైతులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, కెవికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సంచార జాతుల సంఘం రాయదుర్గం నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక



**గుంతకల్లు నవంబర్ 10 (ప్రజా జ్యోతి):**రాయదుర్గం ఆంధ్రప్రదేశ్ సంచార జాతుల సంఘం ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలోని కనేకల్ రోడ్డు ఏపీ ఎన్జీఓ భవనంలో ఆదివారం ఏపీ సంచారజాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు కుల్లాయప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ జోగి వెంకటేష్, ఆధ్వర్యంలో రాయదుర్గంలో నూతన కమిటీని ఎన్ని కోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏపీ సంచార జాతుల సంఘం, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, మాట్లాడుతూ దేశానికి స్వాతం త్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్నప్పటికీ మన సంచార జాతుల వారు మాత్రం కనీసం మన హక్కుల కాపుడు కోలేని పరిస్థితిలో ఉన్నాము. సంచార జాతులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలి,సంచా ర జాతులను భారత రాజ్యాం గంలో 3 వ షెడ్యూలలో చేర్చాలి, డి ఎన్ టి క్యాటగిరి గా గుర్తించాలి అంటూ డిమాండ్ చేసారు.ఇలాంటి తరుణంలో రాయదుర్గంలో కమిటీ వేయడం జరిగింది.ఈ కమిటీలో ఎన్నుకోబడిన మీయొక్క పదవులకు మీరు న్యాయం చేస్తారని కోరుకుంటు న్నాం అన్నారు.

## ఏపీయూఎస్ సంఘం ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు ఘన సత్కారం.............



**చాగలమర్రి , నవంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )** చాగలమర్రిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఏపీ ఉపాధ్యాయ సంఘం (ఏపీయూఎస్) మండల శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీలో నూతనంగా ఎంపికైన టీచర్లకు ఆత్మీయ అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 25 మంది నూతన ఉపాధ్యాయులను సంఘం ఘనంగా సత్కరించింది. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఎం.ఈ.ఓ లు అనురాధ, న్యామతుల్ల లు పేర్కొన్నారు. సంఘం నాయకులు గంగాధర్ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు మార్కెట్ కమిటీ యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహణ



**ప్రజా జ్యోతి ఆలూరు** ఆలూరు నియోజకవర్గానికి చెందిన బిల్లకల్లు వెంకటేష్ గారు మార్కెట్ యార్డు చైర్మన్‌గా ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి , రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ ధర్మవరం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొజ్జమ్మ మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి సేవ చేసిన కార్యకర్త బిల్లకల్లు వెంకటేష్ గారికి ఈ పదవి రావడం ఎంతో ఆనందదాయకం.ఆలూరు మార్కెట్ అభివృద్ధి కోసం ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాను.”అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డైరెక్టర్లకు కూడా ఆమె శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: కాంగ్రెస్



**ఏమ్మిగనూరు నవంబర్ 10(ప్రజా జ్యోతి):** వర్షాలతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు ఇన్చార్జ్ ఖాసీంవలి తాసిల్దార్ శేషఫణికి వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ అక్టోబర్ మాసంలో కురిసిన భారీ వర్షాలతో చేతికొచ్చిన వేరుశనగ, పత్తి, ఉల్లి పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే పరిహారం చెల్లించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామన్నారు. నాయకుడు వీరేశ్ యాదవ్ పాల్గొన్నారు.

## పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి.

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్




**నవంబర్ 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 179 ఫిర్యాదులు పి జి ఆర్ ఎస్ కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఎస్పీ పేర్కొన్న ముఖ్య అంశాలు.**

పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం. ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం.ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్. సుధాకర్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మధుమల్లేశ్వర రెడ్డి పాల్గొన్నారు

## మోసగాళ్ల మాటలు నమ్మొద్దు ఎస్పీ ఉమామహేశ్వర్ హెచ్చరిక



**బాపట్ల నవంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించగా, 62 మంది అర్జీదారుల సమస్యలను ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ నేరుగా స్వీకరించారు. ప్రతి కేసును చట్టపరంగా విచారించి నిర్ణీత కాలంలో పరిష్కరిస్తామన్నారు.జిల్లాలోని పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలో మాట్లాడి, అర్జీదారులు ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. భార్యాభర్తల సమస్యల విషయంలో కౌన్సెలింగ్‌కి ప్రాధాన్యం ఇవ్వాలని, సఖీ సెంటర్ ద్వారా కూడా సహాయం అందించాలన్నారు.ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే దళారులను నమ్మి మోసపోవద్దని ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు రూల్స్ ప్రకారం పారదర్శకంగా జరుగుతాయని, డబ్బులు కోరితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.డీఎస్పీ జగదీష్ నాయక్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మహిళా ఎస్.ఐ లక్ష్మీ రాజ్యం,తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పోటీకియువ నాయకుడు శ్యామ్ సిద్ధం.



**అనంతగిరి మండలం. నవంబర్ 10. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** రాష్ట్ర ప్రభుత్వం జనవరి నెలలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే విధంగా చర్యలు చేపడుతున్న నేపథ్యంలో పంచాయతీలలో హడావిడి మొదలైంది. అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండలం. ఎగువ శోభ పంచాయితీ సర్పంచ్ ఎన్నికలలో పోటీకి తెలుగుదేశం పార్టీ కార్యకర్త యువ నాయకుడు మట్టం శ్యామ్ రంగం సిద్ధం చేస్తూ గ్రామాలలో సమస్యలు తెలుసుకుంటూ గ్రామస్తులతో మమేకమై సమావేశాలు ఏర్పాటు చేస్తూ జనవరి నెలలో జరుగు పంచాయతీ ఎన్నికలలో ఎగువ శోభ పంచాయతీ నుండి సర్పంచ్ గా పోటీకి దిగుతున్నానని ఓటు రూపంగా ప్రజలు సహకారంఅందించాలని ప్రచారం మొదలు పెట్టారు. ఇప్పటికే యువ నాయకుడు కొన్ని గ్రామాలలో సమావేశాలు నిర్వహించి యువతను ఆకట్టుకునే విధంగా ముందుకెళ్తున్నారు. ఈ ఎన్నికల బరిలో ఎంతమంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ చేసిన యువ నాయకుడు మట్టం శ్యామ్ కెయువ ఓటర్లు మద్దతు తెలుపుతున్నట్లు బహిరంగంగా పంచాయతీ ఓటర్లుచెప్తున్నారు. గతంలో కూడా సర్పంచ్ పదవికి పోటీ చేసి స్వల్ప ఓట్లు తేడాతో ఓటమి పాలుచెందినప్పటికీ పట్టు వదలని విక్రమార్కుడిల సర్పంచ్ గా గెలుపొంది పంచాయితీ ప్రజలకు తన సేవలు అందించాలనీ చాలా ఉత్సాహంతో ఉన్నట్లు యువ నాయకుడు మాటల్లో తెలుస్తుంది.

## జగద్గురు సిద్ధగురు స్వామి వారి ఆరాధన మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు



**నవంబర్ 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** కమలాపురం నియోజకవర్గం పెండ్లి మర్రి మండలం చెర్లోపల్లె గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ జగద్గురు సిద్ధగురు స్వామివారి (జీవ సమాధి) ఆరాధన మహొత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కడప జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ పార్టీ ఎస్ ఇ సి సభ్యులు సాయినాథ్ శర్మ హాజరై జగద్గురు సిద్ధగురు స్వామి వారిని దర్శించి ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం ఆలయ నిర్వాహక సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి సాయినాథ్ శర్మను శాలువాలతో పూలమాలతో పూర్వకంగా సత్కరించారు. తదనంతరం వారు బండలాగుడు ఎడ్లబండ్ల కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులతో కలసి ఆరాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**నవంబర్ 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** పవిత్రమైన కార్తీక మాసంలోని మూడో సోమవారం రోజున.. కాజీపేట మండలం నాగనాదీశ్వర కొండపైకి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ప్రత్యేక ఏర్పాట్లు బాగున్నాయి**

నాగనాధేశ్వర కొండపై ప్రతి ఏటా ఇరుకైన రహదారుల వల్ల భక్తులు చాలా ఇబ్బంది పడేవారు..ముఖ్యంగా స్వామి దర్శనంకై మహిళలు పిల్లలు చాలా ఇబ్బందులు పడేవారు. ఆలయ నూతన కమిటీ అధ్యక్షుడు వెంకట సుమన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపయోగంగా ఉన్న భవనాలను తొలగించారు.. సుమారు 40 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టారు. అందులో భాగంగా ఆలయ సమీపంలో నిరుపయోగంగా ఉన్న భవనాలను తొలగించి.. ప్రత్యేక క్యూ లైన్ ప్రహరీ గోడ నిర్మించారు. దీనివల్ల వేలాదిగా వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా.. ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకుని వెళ్లారు.. కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన ప్రత్యేక ఏర్పాట్లు పట్ల భక్తులు సంతృప్తి చెందారు.

**పోలీస్ చర్యలు భేష్**

నాగనాదీశ్వర్ కొండకు వెళ్లాలంటే భక్తులకు పెద్ద పరీక్ష గా ఉండేది. ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలు కొండ దిగివకు వస్తుండడం ట్రాఫిక్ జామ్ కావడంతో.. సుమారు మూడు కిలోమీటర్ల మేరకు రాకపోకలు అంతరాయమై.. భక్తులు ఇబ్బంది పడేవారు.. అయితే కాజీపేట సిఐ వంశీధర్.. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని సుమారు 6 ఎకరాల్లో ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశారు. భారీ వాహనాలు కార్లు, బైకులు పార్కింగ్ లో ఉంచేలా చర్యలు తీసుకున్నారు. కొండ దిగువకు, కొండపైకి ఎలాంటి వాహనాల అనుమతించలేదు. కుండ కింద నుంచి పైకి వెళ్లేందుకు ఆటోలు ఏర్పాటు చేశారు, 30 రూపాయలు తీసుకోవాలని పోలీసులు నిర్ణయించారు.. దీంతో కొండపైకి వేలాదిగా వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులు స్వామి దర్శనం చేసుకోవడం.. ట్రాఫిక్ జామ్ అనేది లేకుండా భక్తులు కొండ దిగివకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. పోలీసులు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ పట్ల భక్తుల అభినందిస్తున్నారు.



# వాల్మీకి బోయల దృఢ సంకల్ప దీక్ష జాతి చరిత్రలో ఒక మైలు రాయి








**వాల్మీకి బోయల ఎస్టీ అంశం మీద రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి**

**రాజ్యాంగ ఉల్లంఘన జరిగిన వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా కల్పించాలి**

**– అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ, అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఏపీవీబీఎస్**

**ప్రజా జ్యోతి పత్తికొండ** కర్నూలు వేదికగా వివిధ సంఘాల, నాయకుల మద్దతుతో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన వాల్మీకి బోయలతో నేడు కర్నూలు నడిబొడ్డున 2025 మంది వాల్మీకి బోయలతో ధృఢ సంకల్ప దీక్ష 24 గంటలు నిర్వహించడం జరిగింది. గ్రామ స్థాయి నుండి వేల మంది ఎవరి ప్రలోభం లేకుండా వాల్మీకి బోయలు స్వచ్ఛందంగా మాకు మోసం జరిగింది కోల్పోయిన రాజ్యాంగ హక్కు తిరిగి ఇవ్వాలి అని గళం వినిపించడం జరిగింది. సాక్ష్యాత్తు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మాట ఇచ్చారు. మరి ఎందుకు నిలబెట్టుకోవడం లేదు అని ప్రశ్నించారు, కేంద్రంలో రాష్ట్రంలో %చీణూా% ప్రభుత్వం ఉన్నందున ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి అని కోరారు. ఏపీవీబీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీ ప్రకారం ఎస్టీ హోదా పునరుద్ధరణ చేయకపోతే ఉద్యమం గ్రామ స్థాయి లోకి వెళ్ళింది అని ఇప్పటికే ప్రతి జిల్లాలో వర్క్ షాపులు నిర్వహించాం అని, త్వరలో లక్ష మంది తో సభ ఏర్పాటు చేస్తాం అని, గ్రామ స్థాయి లో వంట వార్పు రాస్తా రోకోలు నిర్వహిస్తాం అని, కర్ణాటక బోర్డర్ నుండి కలెక్టర్ ఆఫీసులు వరకు పాద యాత్రలు నిర్వహిస్తాం అని తెలియజేశారు. వాల్మీకి బోయల ప్రధాన డిమాండ్స్ ఎస్టీ హోదా పునరుద్ధరణ, యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, కార్పొరేషన్ కు నిధులు, వాల్మీకి భవనాలు ఏర్పాటు, తలారి వ్యవస్థ పునరుద్ధరణ, వాల్మీకి బోయల జనగణన, రౌడీ షీట్ల తొలగింపు వంటి చర్యలు వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధృఢ సంకల్ప దీక్ష వాల్మీకి బోయ చరిత్ర లో కీలకం అని రాజ్యాంగ హక్కు సాధించి ప్రతిధ్వనించాలి అని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు వాల్మీకి అర్జున్ మరియు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర నాయకులు, సంఘాలకు అతీతంగా రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర నలమూల నుంచి సీనియర్ నాయకులు యువ నాయకులు సోదరి మణులందరూ అధిక సంఖ్యలో వాల్మీకి సహోదరులంతా పాల్గొని దృఢ సంకల్ప దీక్షకు మద్దతు ఇచ్చి మేము సైతం మన జాతి రిజర్వేషన్ ను సాధించుకోవడానికి ఎక్కడికైనా దేనికైనా సిద్ధంగా వున్నాము ఎస్టీ సాధనకై మీ వెంట నడుస్తామని సంఘీభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వలసల రామకృష్ణ, నల్లబోతుల రమానాయుడు, చింతకాయల నరేష్, సత్యసాయి జిల్లా రమేష్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు మాధవయ్య, యూత్ వింగ్ క్రాంతి,నాగినేని గోవిందు, తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు, బేతంకృష్ణ, తలారి కృష్ణ, శేఖర్, సోమల గూడూరు రాముడు మరియు అన్ని గ్రామాల, మండలాల, జిల్లా వాల్మీకులందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ రోజు జరిగిన దృఢ సంకల్ప దీక్షలో పాల్గొన్న ప్రతీయొక్క వాల్మీకి సహోదరులందరికి రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి నాయుడు మరియు జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

## లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డుకు ఎంపికైన మహమ్మద్ మునీం



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 10 న్యూస్** చింతకొమ్మదిన్నె మండలం మూలవంక గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ) ఉపాధ్యాయుడు జనాబ్ మహమ్మద్ మునీం గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ప్రకటించిన ప్రతిష్టాత్మక లి“లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు”లికు ఎంపికయ్యారు. ఉర్దూ భాష అభివృద్ధి, విద్యారంగంలో ఆయన సుదీర్ఘ సేవలు, విద్యార్థుల ప్రగతికి చేసిన కృషిని గుర్తించి ఈ గౌరవం అందజేస్తున్నట్లు ఉర్దూ అకాడమీ అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఈ అవార్డును నవంబర్ 11న విజయవాడలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు మైనారిటీ శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు మహమ్మద్ మునీం గారిని హృదయపూర్వకంగా అభినందించారు.

## రాష్ట్ర స్థాయి ఖో-ఖో జట్టుకు ఎంపికైన జిల్లా పరిషత్ విద్యార్థి యువరాజు




**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 10 న్యూస్** చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని అంగడి వీధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి యువరాజ్ రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ పాఠశాలలో ఈ నెల 8న నిర్వహించిన జిల్లా స్థాయి ఖో-ఖో ఎంపిక పోటీల్లో యువరాజ్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు కాకినాడలో జరగనున్నాయి. ఈ పోటీల్లో యువరాజ్ పాల్గొననున్నాడు. యువరాజ్ ఎంపికపై వ్యాయామ ఉపాధ్యాయుడు అగ్గిరప్పతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ యువరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కాటంరెడ్డి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏర్పాటు

**విడవలూరు నవంబర్10 ( ప్రజా జ్యోతి)** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకుమాజీ మంత్రి రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సూచనలు మేరకు మండలం లోని రామచంద్రాపురం గ్రామ పంచాయతీలో వైసిపి మండల కన్వీనర్ కాటంరెడ్డి నవీన్ రెడ్డివైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీల ఎన్నిక మరియు కోటి సంతకాల సేకరణ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాటంరెడ్డి నవీన్ రెడ్డి మాట్లాడుతూ 12వ తేదీన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుకరిస్తూ ఓటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకిస్తూ కోవూరు బజార్ సెంటర్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ జరుగుతుందని దీన్ని కోవూరు నియోజకవర్గ ప్రజలు అలాగే విడవలూరు మండల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండూరు వెంకట సుబ్బారెడ్డి, ఎస్సీ సేల్ అధ్యక్షుడుఅనపల్లి ఉదయ్ భాస్కర్, జనార్ధన్ రెడ్డి, బుచ్చం గారి తిరుపతయ్య, వైసిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరో తుఫాను.. మళ్లీ ఏపీలో వర్షాలు



**దుత్తలూరు నవంబర్ 10(ప్రజాజ్యోతి ప్రతినిధి) డి. ప్రసాద్** మొంథా తుఫాను విధ్వంసం నుంచి కోలుకోక ముందే అంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరో ముంపు ముప్పు వెంటాడుతుంది ఈ నెల 19/20వ తేదీన బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఇస్రో వాతావరణం శాఖ నిపుణులు వెల్లడించారు. ఇది తుఫానుగా బలపడి ఈ నెల 25 నాటికి తీరం దాటవచ్చని దీని ప్రభావంతో కోస్తా జిల్లాలపై భారీ వర్షా ప్రభావం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అలాగే మరో నాలుగు రోజుల్లో శ్రీలంక సమీపంలో అల్పపీడనం ఏర్పడుతుందని దీని ప్రభావంతో ఏపీ రాష్ట్రంలో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలియజేశారు ...

## కార్తీక సోమవారం సందర్భంగా వృక్షయజ్ఞం ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం..




**ఆళ్లగడ్డ నవంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణ శివారులోని పవిత్ర వకుళా నది తీరంలో వెలసిన కాసింతల క్షేత్రంలో సోమవారం సాయంత్రం కార్తీక దీపోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.వృక్షయజ్ఞం సేవా సొసైటీ వ్యవస్థాపకురాలు ఏ. లావణ్య ఆధ్వర్యంలో కార్తీక ద్వీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆవు పిడకలతో తయారు చేసిన దీపపు ప్రమిదలు, వత్తులు, నూనె వంటి వస్తువులను వృషయజ్ఞం సంస్థ వారు మహిళా భక్తులకు ఉచితంగా వితరణ చేశారు. అనంతరం మహిళలు ఒకలా నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి దీపాలను నదిలో వదిలి శ్రీ కాశీ విశ్వేశ్వరునికి, శ్రీ పార్వతీదేవి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృక్షయజ్ఞం వ్యవస్థాపకురాలు లావణ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లో భాగంగా గోమయంతో తయారుచేసిన ప్రమిదలతో ఈ ఏడాది ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు ప్రమిదలను వెలిగించి నదిలో వదలడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి లావణ్య ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన తుగ్గలి జడ్పీహెచ్ హైస్కూల్ విద్యార్థులు




**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి జడ్పీహెచ్ హైస్కూల్ విద్యార్థులు ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని వ్యాయామ ఉపాధ్యాయుడు చందు నాయక్ తెలిపాడు. 7 వ తేది నా నంద్యాల లో జరిగిన.జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ గేమ్స్ ఖో ఖో సెలక్షన్ లో జడ్పీహెచ్ఎస్ స్కూల్ తుగ్గలి విద్యార్థులు జిల్లా స్థాయి లో రణించి రాష్ట్ర స్థాయి కి ఎంపిక కావడం జరిగింది. 17 ఏళ్ల బాలబాలికలు రంజిత్, పవన్, అరుణ్, పవిత్ర, 14 ఏళ్ల బాల బాలికలు కార్తీక్, రేణుక,ఆత్మకూరు లో జరిగే క్యాంపు కు హాజరు అవుతారని వ్యాయామ ఉపాధ్యాయుడు చందు నాయక్ తెలిపాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగస్టీన్, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు క్రీడాకారులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను, గంగాదేవి, అలీ, సుధాకర్, రంగా, రాము, చాంద్, సుంకన్న, నారాయణ, బీమా, నూర్జహాన్, సౌభాగ్య, నాయుడు పాల్గొన్నారు

## అహోబిలం క్షేత్రాన్ని దర్శించుకున్న సినీ నటుడు రాజేంద్రప్రసాద్



**ఆళ్లగడ్డ నవంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం క్షేత్రాన్ని సోమవారం ప్రముఖ సినీ నటులు, నట కిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్ దర్శించుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు ఆయనకు ఆధారంగా స్వాగతం పలికి అష్టోత్తర కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఎగువ దిగువ అహోబిలం క్షేత్రాలను ఆయన దర్శించుకున్నారు. వేద పండితులు ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఆయన వెంట అహోబిలం సినిమా ఈవెంట్ మేనేజర్ బొప్ప సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మందలూరులో భారీ కొండచిలువ కలకలం.



**రుద్రవరం నవంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్** అటవీ అధికారులకు అప్పగింత.రుద్రవరం మండలంలోని మందలూరు గ్రామంలో ఆదివారం రాత్రి భారీ కొండచిలువ కనిపించి స్థానికులను భయాందోళనకు గురిచేసింది .గ్రామంలోని ఇళ్ల మధ్య సుమారు 9 అడుగుల పొడవున్న కొండచిలువ సంచరించడం చూసి గ్రామస్థులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. విషయాన్ని వెంటనే అటవీశాఖ అధికారులకు చేరవేశారు. సమాచారం అందుకున్న అటవీ సిబ్బంది హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. అనంతరం గ్రామస్థుల సహాయంతో ఆ కొండచిలువను సురక్షితంగా బయటికి రప్పించారు. గ్రామస్థులకు ఊరటనిస్తూ, అటవీ సిబ్బంది ఆ కొండచిలువను పట్టుకొని తమతో పాటు తీసుకొని వెళ్లారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నల్లమల అటవీ ప్రాంతం సమీపంలో ఉండడం వల్ల ఈ తరహా జంతువులు అప్పుడప్పుడు గ్రామాల్లోకి వస్తుంటాయని గ్రామస్థులు తెలిపారు. పట్టుకున్న కొండచిలువను బీట్ ఆఫీసర్ సురేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో నల్లమల అడవుల్లో వదిలిపెట్టారు.

## 12 వ తేది మైదుకూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ర్యాలీని విజయవంతం చేయండి

**– వైస్సార్సీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి**



**దువ్వూరు,నవంబర్ 10 ( ప్రజా జ్యోతి న్యూస్ )** మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 17 మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేస్తున్నందుకు కూటమి సర్కారుపై నిరసనగా మైదుకూరు మాజీ శాసన సభ్యులు శెట్టిపల్లె రఘురామి రెడ్డి ఆధ్వర్యంలో 12వ తేదీ బుధవారం మైదుకూరులోని అంకాలమ్మ గుడి దగ్గర నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు దువ్వూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టి పల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు శంకర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తో పాటు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొంటారు. కావున మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సర్పంచులు,ఎంపిటీసీలు, ఎంపీపీ, జడ్పీటీసీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులలో ఉన్నవారు తప్పకుండా ర్యాలీలో పాల్గొనాలని శంకర్ రెడ్డి తెలిపారు.

# కమలాపురం నియోజకవర్గంలో వైసిపి నాయకుల రచ్చబండ కార్యక్రమం

**నవంబర్ 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వైఎస్ఆర్ జిల్లా కమలాపురం నియోజకవర్గం కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని బస్టాండు వద్ద 13,14,15, 17 వార్డుల నాయకులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి. రాష్ట్ర ఎస్ ఇ సి సభ్యులు సత్య సాయినాద్ శర్మ. పేద విద్యార్థులకు విద్యా వైద్యం అందించే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ 12వ తేదీన కమలాపురం గ్రామ చావిడి నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు జరిగే ర్యాలీని విజయవంతం చేయండి పాల్గొన్న రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు.అనంతరం జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి

**ప్రజలను ఉద్దేశించిమాట్లాడుతూ...**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలం కావస్తున్న ఒక్క పథకం అమలులో లేదు.

అనేక హామీలతో రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేశారు చంద్రబాబు. జగన్మోహన్ రెడ్డి తెచ్చిన మెడికల్ కాలేజీలను కమిషన్ల కోసం ప్రైవేటుపరం చేయాలనుకోవడం ఎంతవరకు సబబు. ప్రైవేటు పరం చేయడం వల్ల రాష్ట్ర ప్రజలకు వైద్య విద్య వైద్యం దూరమవుతుంది. ప్రైవేట్ పరం చేస్తే కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మెడికల్ సీట్లు తెచ్చుకునే పరిస్థితి లేదు. వైద్యం కూడా సామాన్య ప్రజలకు దూరమవుతుంది.



వీటి అన్నిటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రజలకు వైద్య విద్య, వైద్యం అందుబాటులో ఉండాలని తలచిన వైయస్ జగన్. కమీషన్ల కోసమే చంద్రబాబుకు అతి తక్కువ ధరలకు ప్రైవేటు పరం చేసి కోట్లు దండుకుంటున్నారు. చంద్రబాబు చేసే దౌర్భాగ్యపు పనులను రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకుంటే రాష్ట్రాన్ని అమ్మేస్తాడు.

**రాష్ట్ర ప్రజలు కోటి సంతకాలతో వ్యతిరేకించాలి**

అంతటితో ఆగకపోతే మరిన్ని ఉద్యమాలు చేశైనా వైద్య కళాశాలలను నిలబెట్టుకోవాలి. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడిపేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి తెలియజేశారు.

# శ్రీ చైతన్య 7 బ్రాంచ్ లో 9వ తరగతి విద్యార్థిని అనుమానాస్పద మృతి





విద్యార్థినిది ఆత్మహత్యా హత్యా చంపేసి ఆత్మ హత్యగా చిత్రీకరిస్తున్నారని తల్లి దండ్రుల ఆవేదన. పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్. చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరు గ్రామంలోని శ్రీ చైతన్య 7 బ్రాంచ్‌లో 9వ తరగతి చదువుతున్న జస్వంతి అనే విద్యార్థిని సోమవారం అనుమానాస్పదంగా మృతి చెందింది. ప్రతిరోజులానే ఉదయం లేచిన విద్యార్థిని, కాలకృత్యాలు ముగించుకుని ఉదయం 7.30 గంటలకు పాఠశాలకు బయలుదేరింది. అయితే స్కూలు బయలుదేరే సమయంలో ఆమె అకస్మాత్తుగా కళ్లుతిరిగి కిందపడి పోయినట్లు స్కూలు యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. తల్లిదండ్రులకు సమాచారం అందేలోపే విద్యార్థిని మరణించిందని బంధువులు ఆరోపిస్తున్నారు. మృతి విషయాన్ని దాచిపెట్టేందుకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని చెప్పి కడపలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. అక్కడ వైద్యులు పల్స్ లేకపోవడంతో రిమ్స్‌కు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం పాఠశాల సిబ్బంది రిమ్స్‌కు తరలించగా, అక్కడి వైద్యులు విద్యార్థిని అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు పులివెందుల నుండి ఉదయం 9.30 గంటలకు రిమ్స్‌కు చేరుకున్నారు. తమ కుమార్తె మెడపై గాయాలు కనిపించడంతో, "మా అమ్మాయిని స్కూలు యాజమాన్యమే చంపేసి ఆత్మహత్యగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు" అని వారు ఆరోపించారు. మొదట ఆమె కళ్లుచిరిగి పడిపోయిందని చెప్పిన యాజమాన్యం, తరువాత బాత్రూంలో ఆత్మహత్య చేసుకుందని చెప్పడం తరువాత బెడ్ మీద ఉరి వేసుకుందని చెప్పడం అనుమానాలు రేకెత్తిస్తోంది. విద్యార్థిని మృతి పట్ల అనుమానం వ్యక్తం చేసిన బంధువులు మార్చురీ వద్ద ఆందోళనకు దిగారు. పోస్టుమార్టం చేస్తే నిజం బయటకు రాదన్న అభిప్రాయంతో, మృతదేహంతో స్కూలుకు వెళ్లాలని నిర్ణయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు మార్గమధ్యంలో వారిని అడ్డుకొని, న్యాయం చేస్తామని హామీ ఇచ్చి వారిని సముదాయించారు. అనంతరం బంధువులతో కలిసి స్కూలు వద్దకు వెళ్లి పరిసరాలను పరిశీలించారు. తరువాత మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రిమ్స్‌కు పంపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# పేదవానికి అందని ద్రాక్షగా వైద్య విద్య





**- పీపీపీ విధానంతో పేద ,మధ్య తరగతి విద్యార్థులకు అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం**

**- మెడికల్ కళాశాల ప్రవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి**

**- పేద విద్యార్థులకు వైసిపి ప్రభుత్వం అండగా ఉంటుంది**

**- వైసిపి రాష్ట్ర కార్యదర్శి ,కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు**

**- 12 న అన్ని నియోజకవర్గాల్లో ర్యాలీ**

**- పెద్ద ఎత్తున ప్రతీ ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**- పిలుపునిచ్చిన అనుబంధ విభాగాల నాయకులు**


**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం అన్యాయంగా మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ చేస్తూ పేద , మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షగా మార్చిందని వైసిపి రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) , కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు అన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ శ్రీకాకుళం పట్టణంలో బ్లూ ఎర్త్ నందు విలేఖర్ల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా దుంపల రామారావు మాట్లాడుతూ వైసీపీ అధినేత , రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద వాళ్ళకి అందుబాటులో తీసుకురావడం కోసం 2019 - 2024 మధ్యకాలంలో 17 మెడికల్ కళాశాలను తీసుకొచ్చి పేదవాడికి అందని ద్రాక్షగా ఉన్న వైద్య విద్యను పేదవాడికి అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను పిపిపి విధానాన్ని తీసుకువచ్చి పేద- మధ్యతరగతి విద్యార్థులను నడ్డి విరిచే ప్రయత్నం చేస్తుందని తెలిపారు.ఈ మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయడం వలన ఒక ఎంబిబిఎస్ సీట్లే కాకుండా దీనికి అనుబంధానికి సంబంధించిన డెంటల్ సీట్లు, నర్సింగ్ సీట్లు, ఫిజియోథెరపి సీట్లు, మెడికల్ కోర్సులు ఇలాంటి అనేక సీట్లు విద్యార్థులు కోల్పోవలసి వస్తుందని తెలిపారు. ఒక్క మెడికల్ ఎడ్యుకేషనే కాకుండా అనేక వ్యాధులకు వైద్యం పేదవాడు కోల్పోవాల్సి వస్తుందన్నారు . మెడికల్ కళాశాల ప్రైవేట్ పరం చేయడానికివైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాలు సేకరణ ప్రజల నుంచి మేధావుల నుంచి పేదల మధ్య వర్గాల నుంచి ( బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీస్, ఎంబిసి, ఈ బిసి ) వర్గాల నుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు.. జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఈనెల 12వ తేదీన జరగబోయే ర్యాలీలో అందరూ పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని రామారావు తో పాటు అందవరపు సూరిబాబు , మామిడి శ్రీకాంత్ , అంబటి శ్రీనివాస రావు , రాజాపు అప్పన్న , డీపీ దేవ్ తదితరులు పిలుపునిచ్చారు.

## 15 ఎకరాల్లో ఉల్లికోడు భారీగా నష్టపోయిన కౌలు రైతు.



**శిరివెళ్ల నవంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండల పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన తెలుగు శివుడు అను కౌలు రైతు బోయలకుంట్ల గంగవరం గ్రామాల పరిధిలో సుమారు 15 ఎకరాల్లో వరిసాగు చేసినట్లు తెలిపారు.ఆలయ భూములకు సంబంధించిన వేలం పాటలలో ముందస్తు కౌలు చెల్లించి వరి పంట వేసినట్లు రైతు తెలియజేశారు. తీరా దిగుబడులు వచ్చి నోటికి అందే దశలో ఉల్లికోడూ రూపంలో భారీ నష్టాలు మిగిల్చిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర గ్రామాల్లో కొందరి రైతుల పొలాల్లో వరి పంట ప్రస్తుతం పాలు పోసుకొని గింజ దశకు చేరుకుంటున్నదని తన పొలం మాత్రం ఉల్లికోడు వైరస్ వల్ల పొట్ట దశ కరిగి పోయిందని అరకొరగా వచ్చిన వరి కంకులు పాలు పోసుకోలేక తాలుగింజగా మారాయని రైతు శివయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వమే క్రాప్ ఇన్సూరెన్స్ చేసేదని నేడు నష్టపోయిన తనలాంటి రైతన్నలను ఆదుకునేందుకు ప్రభుత్వం పంట రుణాలు మాఫీ చేసి క్రాప్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని రైతు శివయ్య ప్రభుత్వానికి అధికారులకు మొరపెట్టుకుంటున్నారు.

## ఎట్టకేలకు స్పందించిన అధికారులు



**నవంబర్ 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** కాశినాయన మండలం జ్యోతి ప్రధాన రహదారి ఓబులాపురం- వరికుంట్ల వరకు అధ్వన్నంగా ఉందని రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మండల ప్రజలు అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఇటీవల ఈ సమస్యపై అనేక పత్రికల్లో అనేక కథనాలు రావడంతో అధికారులు సోమవారం స్పందించారు.జేసీబీ సహాయంతో కంపచెట్లను తొలగించడం మొదలుపెట్టారు.ఇరుపక్కలా కంపచెట్లు తొలగించడంతో రోడ్డు విశాలంగా ఉందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పాత్రికేయుల కు,సమస్యను తీర్చిన అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా గుంతలతో ఉన్న రోడ్డును కూడా మరమ్మత్తు లు చేయాలని ప్రజలు కోరారు.

## ఎస్టీయు స్టేట్ కౌన్సిలర్ గా వెంకటేశ్వర బాబు



**దువ్వూరు,నవంబర్ 10 ( ప్రజా జ్యోతి న్యూస్ )** రాష్ట్రోపాధ్యాయ సంఘం కడప జిల్లా 79 వ వార్షిక కౌన్సిల్ సమావేశం వేంపల్లిలో జరిగినది. ఈ సమావేశంలో మైదుకూరు రీజియన్ నుండి స్టేట్ కౌన్సిలర్ గా దువ్వూరు మండలం కృష్ణంపల్లె ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న ఎమ్. వెంకటేశ్వర బాబు నియమితులయ్యారు .మైదుకూరు రీజియన్ కో-కన్వీనర్ గా జగన్నాథ రావ్ పట్నాయక్, రీజియన్ ఉపాధ్యాయ వాణి కన్వీనర్ గా రమేష్ బాబు, జిల్లా కల్చరల్ కమిటీ సభ్యులుగా నాగరాజు, అకడమిక్ కమిటి మెంబర్ గా నాగేంద్ర నియమితులయ్యారు. వీరికి దువ్వూరు మండల శాఖ అధ్యక్షులు ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిలర్ రామయ్య మరియు మండల నాయకులు రవి, మురళీ, నరసింహారెడ్డి, బాషా, భాస్కర్, సుబ్బారెడ్డి, శ్రీను, దుర్గాప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు వీరారెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాకాని గోవర్ధన్ రెడ్డి నిండు నూరేళ్లు సుఖశాంతులతో వర్ధిల్లాలి

**ఊటుకూరు నాగార్జున**



**నెల్లూరు నవంబర్ 10 ( ప్రజా జ్యోతి న్యూస్)** మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున హైదరాబాదులోని కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి బొ కే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఊటుకూరు నాగార్జున మాట్లాడుతూ... ఆ దేవుని దయవలన కాకాని గోవర్ధన్ రెడ్డి నిండు నూరేళ్లు సుఖశాంతులతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కాకాని గోవర్ధన్ రెడ్డి సారధ్యంలో పనిచేస్తున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన పిలుపు మేరకు ఎ టువంటి పోరాటానికైనా నేను నా మిత్ర బృందం సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# ఓటీటీలో రూ.100 కోట్ల సినిమా.. ఈ వారంలోనే డ్యూడ్ స్ట్రీమింగ్



దీపావళికి రిలీజైన అన్ని సినిమాలు ఓటీటీ డేట్ ఇచ్చేశాయి. కిరణ్ అబ్బవరం 'కె-ర్యాంప్' నవంబర్ 15న ఆహాలో రిలీజ్ అవుతున్నట్లు ప్రకటించారు. సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా' మూవీ నవంబర్ 14న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలవుతున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఇక దీపావళి రేసులో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'డ్యూడ్' సినిమా ఓటీటీ డేట్ మాత్రం అనౌన్స్ చేయకుండా అభిమానులను సస్పెన్స్‌లో ఉంచారు. ఈ వారమే ఓటీటీలో ఈ సస్పెన్స్‌కు తెర దించుతూ ఎట్టకేలకు డ్యూడ్ ఓటీటీ రిలీజ్ డేట్ ప్రకటించారు. నవంబర్ 14న నెట్‌ఫ్లిక్స్‌లో రానుందంటూ ఎక్స్ వేదికగా పోస్టర్ రిలీజ్ చేశారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో డ్యూడ్ అందుబాటులోకి రానుందని వెల్లడించారు. డ్యూడ్ విషయానికి వస్తే.. ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు ప్రధాన పాత్రలు పోషించారు. శరత్‌కుమార్ కీలక పాత్రలో నటించగా కీర్తి శ్వరన్ దర్శకుడిగా పరిచయమయ్యాడు. మైత్రీమూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. ఈ సినిమా అక్టోబర్ 17న తెలుగు, తమిళ భాషల్లో విడుదల కాగా ఈజీగా రూ.100 కోట్లు రాబట్టింది. డ్యూడ్ కథేంటంటే.. గగన్ (ప్రదీప్ రంగనాథన్).. ఆముద (నేహా శెట్టి)ని ప్రేమిస్తాడు. కానీ మరొకరిని పెళ్లి చేసుకుంటుంది. గగన్‌ను అతడి మేనమామ (శరత్ కుమార్) కూతురు కుందన (మమిత బైజు) ప్రేమిస్తుంది. కానీ, ఆమె పెళ్లి ప్రపోజల్‌ను గగన్ రిజెక్ట్ చేస్తాడు. కొంతకాలానికి ఆమెనే పెళ్లాడాలనుకున్న టైమ్‌కు కుందన పార్దు (హృదయ్)తో ప్రేమలో ఉంటుంది. అయినప్పటికీ గగన్-కుందనకే పెళ్లి జరుగుతుంది. వీళ్ల పెళ్లికి కారణమేంటి? తర్వాత కలిసున్నారా? లేదా? అనేది ఓటీటీలో చూసేయండి..



# రవితేజ కొత్త మూవీ సంక్రాంతికి రిలీజ్

గత కొన్నేళ్లుగా హీరో రవితేజ సినిమాలైతే చేస్తున్నాడు గానీ హిట్ అనేది లేకుండా పోయింది. వారం పదిరోజుల క్రితం 'మాస్ జాతర' అంటూ వచ్చాడు. యథావిధిగా ఇది కూడా ఫ్లాప్ అయింది. ఇప్పుడు మరో కొత్త మూవీని సిద్ధం చేశాడు. దీనికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే టైటిల్ ఫిక్స్ చేయడంతో పాటు గ్లింప్స్ కూడా రిలీజ్ చేశారు. నేను శైలజ, ఉన్నది ఒకటే జిందగీ లాంటి సినిమాలతో ఆకట్టుకున్న కిశోర్ తిరుమల.. రవితేజ కొత్త చిత్రానికి దర్శకుడు. గ్లింప్స్ చూస్తుంటే కామెడీగా బాగానే ఉంది. రామసత్యనారాయణ (రవితేజ)ని అతడి జీవితంలోని ఇద్దరు ఆడోళ్లు రెండు ప్రశ్నలు అడుగుతారు. ఇంతకీ ఆ ప్రశ్నలేంటి? వాటికి ఎవరూ ఎందుకు సమాధానం చెప్పలేకపోయారనేదే స్టోరీలా అనిపిస్తుంది. 'నా జీవితంలోని ఇద్దరు ఆడవాళ్లు రెండు ప్రశ్నలు అడిగారు.. సమాధానం కోసం చాలా ప్రయత్నించారు. గూగుల్, చాట్ జీపీటీ, జెమినీ, ఏఐ.. ఇలా అన్నింటినీ అడిగారు. బహుశా వాటికి పెళ్లి కాకపోవడం వల్ల ఆన్సర్ చెప్పలేకపోయాయేమో' అని రవితేజ చెప్పిన డైలాగ్స్ ఫన్నీగా ఉన్నాయి. ఇందులో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లు. భీమ్స్ సంగీతమందించాడు. వచ్చే సంక్రాంతికి మూవీని థియేటర్లలో రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. గ్లింప్స్ చూస్తుంటే ఈసారి రవితేజ హిట్ కొడతాడేమో అనిపిస్తుంది.

# క్రిస్మస్‌కి థియేటర్లలోకి 'దండోరా'




కలర్ ఫోటో, బెదురులంక 2012 సినిమాలని నిర్మించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వస్తున్న లేటెస్ట్ సినిమా 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. ఈ క్రమంలోనే విడుదల తేదీని ప్రకటించారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబరు 25న మూవీ థియేటర్లలోకి వస్తుందని నిర్మాతలు ప్రకటించారు. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిలు ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని 'దండోరా' సినిమా తీశారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూ దీన్ని తెరకెక్కించారు. శివాజీతో పాటు నవదీప్, బిందు మాధవి తదితరులు నటించారు. బిందుమాధవి ఇందులో వేశ్య పాత్రలో కనిపించనుంది.



# నవంబర్ మూడో వారం "ది రాజా సాబ్" రిలీజ్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్-కామెడీ "ది రాజా సాబ్" చిత్రం పై అంచనాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందన్న దానిపై అభిమానుల మధ్య పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై చివరికి నిర్మాత ఎస్‌కేఎన్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఎస్‌కేఎన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఫస్ట్ సింగిల్ విడుదలలో ఆలస్యం రావడానికి కారణం ఉత్తర భారత, తెలుగు మార్కెటింగ్ టీమ్‌ల మధ్య చర్చలు అని చెప్పారు. మొదటగా 'రెబెల్ సాబ్' అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను ముందుగా విడుదల చేయాలని అనుకున్నా, ఉత్తర భారత పంపిణీదారులు మాత్రం ముందుగా మెలోడి సాంగ్ రిలీజ్ చేయాలని సూచించారని తెలిపారు. ఈ భిన్నాభిప్రాయాల వల్లే చిన్న ఆలస్యం జరిగిందని అన్నారు. దక్షిణ భారత మార్కెట్లో సాధారణంగా లిరికల్ వీడియోలు మాత్రమే రిలీజ్ చేసి, పూర్తి సాంగ్ వీడియోలను థియేటర్స్‌లో చూపిస్తారని, కానీ ఉత్తర భారత మార్కెట్లో మాత్రం పూర్తి వీడియో సాంగ్స్ ముందుగానే విడుదల చేస్తారని ఎస్‌కేఎన్ వివరించారు. ఇందుకే ఆలస్యం జరిగుతుందని తెలియజేశారు. "ది రాజా సాబ్"లో ఐటెమ్ సాంగ్ ఉండదని, అయితే ఒక పాపులర్ హిందీ సాంగ్‌ను రీమిక్స్ వెర్షన్‌గా తీస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రతి సాంగ్ రిలీజ్ మధ్య 10%-%14 రోజుల గ్యాప్ ఇస్తారని, ఇలా చేయడం వల్ల ప్రేక్షకులు ప్రతి సాంగ్‌ను మంచి మ్యూజిక్ అనుభవంతో ఆస్వాదించగలరని చెప్పారు. ఎస్‌కేఎన్ ప్రకారం, ఫస్ట్ సింగిల్ నవంబర్ మూడో లేదా నాలుగో వారంలో విడుదల కానుంది. ఆ తర్వాత సినిమా ప్రమోషన్లు డిసెంబర్ చివరి వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో "ది రాజా సాబ్" ను 2026 జనవరి 9న, సంక్రాంతి సీజన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి టీమ్ సన్నాహాలు చేస్తోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మొత్తానికి, "ది రాజా సాబ్" ఫస్ట్ సింగిల్‌పై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. నిర్మాత ఎస్‌కేఎన్ ఇచ్చిన తాజా అప్‌డేట్‌తో అభిమానులు ఊరట చెందారు. మెలోడి సాంగ్ రూపంలో రాబోయే ఈ ఫస్ట్ సింగిల్, ప్రభాస్ మ్యూజిక్ జర్నీకి కొత్త ఛాప్టర్‌గా నిలిచే అవకాశముంది.




# రొమాంటిక్‌గా శర్వానంద్ బైకర్ లుక్.. లాంచ్ టైం ఫిక్స్

అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రం బైకర్ శర్వా36 ప్రాజెక్టుగా వహిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీరు బైకర్ స్పీడ్ ఎలా ఉందో చూశారు. ఇక ఇప్పుడు ప్రెప్పీ మెలోడీ టైం వచ్చేసిందంటూ.. ఫస్ట్ సింగిల్ ప్రోమో అప్‌డేట్ లుక్ విడుదల చేశారు. హెల్మెట్ పెట్టుకున్న హీరోయిన్‌తో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న శర్వానంద్ స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ పాట ప్రోమోను నవంబర్ 11న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. గిబ్రాన్ మ్యాజికల్ ఆల్బమ్‌ను రెడీ చేస్తున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్.. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బైకర్‌లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో కనిపించనుండగా బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com